
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 18, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## భావిభారత దార్శనికుడు సీఎం కేసీఆర్




రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 2లో..

### మహా శివరాత్రి వేడుకలకు శైవ క్షేత్రాలు

# ముస్తాబు

2 లో..



### శివుడు లింగాకారంగా ఉద్భవించిన రోజు
### అభిషేకాలు, జాగరణ, ఉపవాస దీక్షలకు ప్రాధాన్యత

మహా శివరాత్రి వేడుకలకు శైవ క్షేత్రాలను ముస్తాబు చేశారు. శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. శైవ క్షేత్రాలన్ని శివనామస్మరణతో మారుమోగనున్నాయి. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో బహుళ చతుర్ధశి రోజు పర్వదినాన్ని జరుపుకుంటారు. శివారాధన లింగరూపంలో చేస్తారు. ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని భక్తుల నమ్మకం. ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రధానమైనవి. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి అభిషేకాల్లో పాల్గొంటారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భజనలతో శివనామంతో మారుమోగుతుంది. లింగాష్టకం, శివపంచాక్షరి జపిస్తారు. శివుడు అభిషేక ప్రియుడు కావడంతో రుద్రాభిషేకాలు కూడా చేస్తారు. రోజంతా పరమేశ్వరుడిని ప్రార్థించి రాత్రి జాగారం చేస్తారు. శివుడు తాండవం చేసిన రోజుగా చెబుతారు.

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

**శివపురాణం ప్రకారం మహా శివరాత్రి రోజు శివుడు లింగాకారంగా ఉద్భవించాడని పేర్కొన్నారు. 12 శివరాత్రుల్లో మహా శివరాత్రి అత్యంత పవిత్రమైనదని భావిస్తారు. ఉపవాస దీక్షలు ఆచరించి జాగరణం చేస్తారు. శైవ క్షేత్రాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని కన్నులవిందుగా తిలకిస్తారు. విదేశాల్లో సైతం ఈ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.**

### కేసీఆర్ మాటలకు

# మోసపోవద్దు



2 లో..

స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త : కేసీఆర్ నీ గడిని కూలగొట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. హాత్‌సే హాత్ జోడో యాత్ర శుక్రవారం యాత్ర స్టేషన్‌ఘన్‌పూర్ మండలం లోని పాములూరు గ్రామం చేరుకుంది. అక్కడినుంచి డివిజన్‌కేంద్రంలోని శివాజి విగ్రహం వద్ద జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో

**తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియమ్మ**

**రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబం**

**గ్యాస్ సిలిండర్ ధరలుపెంచిన బీజేపీ**

**టీపీసీపీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**

## రైతును రాజుగా చేయడమే లక్ష్యం



2లో..

### నెల్లికుదురుకు చేరిన షర్మిల పాదయాత్ర

నెల్లికుదరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త: రైతును రాజుగా చేయడమే వైఎస్సార్‌టిపి లక్ష్యం అని ఆపార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పాదయాత్రలో భాగంగా శుక్రవారం రామన్నగూడెం క్రాస్‌రోడ్, రామకృష్ణ క్రాస్‌రోడ్ మీదుగా నెల్లికుదురు మండలకేంద్రానికి చెరుకుంది. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఆమె మాట్లాడుతూ.. నేడు అడుగుపెట్టగానే ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులకు వైఎస్ షర్మిల సవాల్, నేను మానుకోటకు వచ్చేసరికి ఈ ఎమ్మెల్యే భయం పట్టుకుంది.

### వీడని

# వివాదం

**వరంగల్ ప్రభాతవార్త ప్రతినిది:**

చెన్నారావుపేట మండలం అదికార పార్టీ ఎంపిపి బాదావత్ విజేందర్‌ను రోజు రోజుకు వివాదాలు వెంటాడుతున్నాయి. అధికార దుర్వినియోగానికి పాల్పడడమే కాక తన స్థాయిని దిగజారి విచ్చలవిడిగా భూకబ్జాలు, తగాదాలు, పంచాయతీలు, సెటిల్మెంట్‌లో పాల్గొంటూ వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాడు.



2 లో..

# నకిలీ డ్రామా

**ఫేక్ ఆడియోలతో హల్‌చల్**

**నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని గిరిజన నాయకుల డిమాండ్**

**ఎంపిపిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలి**

**అంటిముట్టనట్లుగా అధికార పార్టీ నాయకులు**

2 లో..

**వరంగల్ ప్రభాతవార్తపతినిధి:**

ఆది నుంచి నేటి వరకు చెన్నారావుపేట ఎంపిపి పలుమార్లు వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నారు. ఏకంగా సోషల్ మీడియాను వేదికగా చేసుకొని విలేకరులపై చేసిన కల్పిత వాఖ్యలను మండల ప్రజలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. పత్రికలలో కథనాల పట్ల సంజాయిషి ఇచ్చుకోవాల్సిన ఎంపిపి వ్యక్తిగతంగా దూషణలకు శ్రీకారం చుట్టారు.

- పలు పోలీస్టేషన్‌లో ఎంపిపిపై కేసులు నమోదు
- భూవివాదాలలో తల దూర్చుతున్న ఎంపిపి
- ఎంపిపిపై రౌడీ షీట్ నమోదు చేయాలని టిజిఆర్‌పిఎస్ నాయకుల డిమాండ్
- ఎంపిపిపై చెన్నారావుపేట మండల ప్రజలు మండిపాటు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిదులతో రహస్య బేటి

# ప్రశ్నిస్తే సహించవా





(మొదటి పేజీ తరువాయి..)

ప్రజలపక్షాన మాట్లాడితే బూతులు మాట్లాడతావా అని ప్రశ్నించారు. ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ బిడ్డగా పదిలంగా స్థానం కల్పించారని అన్నారు. ఐఎస్ చేయిపట్టుకున్నాడు ఒకప్పుడు ఎఇగా పనిచేసిన సమయంలోనే ఎసిబికి చిక్కిన దొంగ అదే బుద్ధితోనే ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడని కబ్జాలు చెయ్యడం గిరిజనుల, చెరువులు, శిఖం భూములు అక్రమించుకోవడం ఎదురోస్తే పోలీసులతో బయపెట్టండం చేస్తున్నాడని చివరికి గుట్కామాఫియా, ఇసుక మాఫియా, పిడిఎస్ రైస్ దందా, బెల్లం మాపియా దేనిని కూడా విడిచిపెట్టడం లేదని ప్రతి నెల మామూళ్ల రావాల్సిందేనట గదా అన్నారు.యంపి కవితపై కూడా విమర్శలు చేశారు ప్రతిఏటా 5కోట్లు వస్తాయని అడబ్బులు ఎక్కడడెక్కడ ఖర్చుపెట్టావో అనేది శ్వేతపత్రం విడుదల చెయ్యాలన్నారు. 2018లో సియం మానుకోట సభలోనే పోడుభూములకు పట్టాలు ఇస్తానని చెప్పాడని కాని4ఏండ్లుగడిచినా ఎకరం భూమికి కూడా పట్టాలు ఇవ్వలేదని జిల్లాలో లక్షా40వేలమంది గిరిజనులు, గిరిజనేతర పేదలు పట్టాలకోసం అర్జీలు పెట్టుకున్నారని నేటికి హామి అమలు జరగలేదు. కేవలం ఓట్లకోసమే కెసిఆర్ హామీలు ఇస్తాడని ఓట్లుఅయినతర్వాత అమలు చెయ్యడని అందుకు ఇచ్చిన హామీలే సజీవసాక్ష్యమన్నారు. రైతు బందు అమలుకావడం లేదు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వడంలేదు డబుల్ బెడ్రూంలు కన్పించడంలేదు. పోడుకు పట్టాలులేవు, ఎస్టీరిజర్వేషన్ 10శాతం ఇస్తానని చెప్పిన హామిఅమలు కావడంలేదు. జిల్లాలో గిరిజన పాల్టెక్నిక్ కాలేజి అన్నాడు గిరిజనహార్టీకల్చర్అన్నాడు కాని అమలుకునోచుకోలేదు. దేశ ప్రదాని రాష్ట్రంకు వస్తే రాష్రంకు కావాల్సిన వాటిని అడిగే మొఖం కూడా లేదు. కాళేశ్వరం ప్రాజెక్టుద్వారా రెండు పంటలకు నీళ్లఇస్తామని అన్నాడు కాని చుక్కనీరు ఇచ్చిందిలేదు పైగా కాళేశ్వరంపై గోబెల్స్ ప్రచారం, మహబూబాబాద్ నియెాజకవర్గంకు వైఎస్అర్ ఎంతో చేశాడు ఎస్అర్ఎస్పికాలువలమరమత్తులు చేయించి 50వేల ఎకరాలకు సాగునీరు అందిచాడని కాని ఇప్పుడు శ్రీరాం సాగర్ ద్వారా పారకం సాగుతంటే కాళేశ్వరం నీరని చెబుతునాన్నరని అరోపించారు. తన తండ్రి వైఎస్అర్ ఇండ్లుఇచ్చాడని, మున్నేరు, గోవిందాపురం బ్రిడ్జిలు, ఫీజు రీయంబర్స్మెంటు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు23వేల కోట్లుఖర్చుపెట్టాడని, కాని కెసిఅర్ పాలమూరుజిల్లాను మోసంచేశాడని సాగునీరు విషయంలో కూడా ఇదే విదానం చేపట్టాడని ఒక్కకాళేశ్వరంకు లక్షా60వేల కోట్లుఖర్చుపెట్టి సాగుకునీరుఇవ్వలేదుగాని దాని పేరుతో 70వేల కోట్లుమింగాడని అరోపించింది. బిఅర్ఎస్ పార్టీని గట్టిగా ఎదించే దమ్ముఉన్న పార్టీ ఒక్క వైఎస్అర్టిపి మాత్రమేనని బిజెపి కాంగ్రెస్ బిఅర్ఎస్లు ఒక్కటేనని ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న తమకు అదికారం ఇస్తే మరల వైఎస్అర్ పాలను అందిస్తానని ప్రజలు దీవించాలని కోరారు.

# గవర్నర్ తమిళసైకి స్వాగతం

**ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:**

హనుమకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డా.తమిళసై సౌందరరాజన్ని నిట్ గెస్ట్ హౌస్ వద్ద బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, ఆర్పి.జయంత్లాల్, రాష్ట్ర నాయకులు డాక్టర్ విజచందర్రెడ్డి, కార్యదర్శి తోపుచర్ల అర్చన మదుసుదన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయలక్ష్మి, నియోజకవర్గ కన్వీనర్, కందగట్ల సత్యనారాయణ, కార్పొరేటరన గుజ్జుల వసంత, మహేందర్రెడ్డి, కార్యాలయ కార్యదర్శి చల్లా జైపాల్రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నధి తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు సీపీ రంగనాథ్, జిల్లా కలెక్టర్ సీక్తా పట్నాయక్లు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు.

# తెలంగాణలో మొదటిసారి మదర్ అండ్ చైల్డ్ ఫ్రెండ్లీరూం ఏర్పాటు


(మొదటి పేజీ తరువాయి..)

ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ శరత్చంద్రపవర్ను అభినందించారు. మహిళలు తమ పిల్లలతో పోలీస్స్టేసన్కు వచ్చినప్పుడు వాళ్లకు మంచి వాతావరణం కల్పించేందుకు ఈ ప్రత్యేకమైన గది ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్స్టేషన్కు వచ్చినప్పుడు ఈ గదిలో ఒక మహిళ అధికారి ఉంటరన్నారు. ఏమైనా ఇబ్బంది ఉంటే వారికి భరోస కల్పిస్తూ స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ సమస్యలను పరిష్కరిస్తారన్నారు. తెలంగాణలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ షీటిమ్లను, సఖి సెంటర్లను, భరోసాకేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. చాలామంది పిల్లలకు పోలీస్స్టేషన్ అంటే ఒక తెలియని భయంతో ఉంటారు వారిలో ఆ భయాన్ని పోగొట్టడానికి, పోలీస్వారు ప్రజలకోసమే సర్వీస్ అందిస్తున్నారనే భావం రావాలన్నారు. ఈ రూమ్లో ప్రత్యేకంగా పిల్లల కోసం టాయ్స్, బుక్స్, బెడ్ ఉంటాయి. పోలీస్ స్టేషన్ లోనికి రాగానే మహిళలకు, పిల్లలకు ఒక మంచి భావం కలగాలని, ఎలాంటి నెగిటివ్ ఆలోచనలు రాకుండా ఉండడానికి వాల్పెయింటింగ్స్ కూడా వేయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పోలీస్లకు ఎక్స్గ్రేషియా పెంచడంతోపాటు దేశంలోనే అత్యున్నత ప్యాకెజ్లను అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా హోంగార్డులకు జీతాలను పెంచి వారి గౌరవాన్ని కాపాడారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్రావు, ఎమ్మెల్యే శంకర్నాయక్, జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ శరత్చంద్రపవర్, పోలిస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శంభో శివ శంకర..

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18ః**

మండలంలో మహాశివరాత్రి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయాలు పోటెత్తాయి. ఆలయాలకు భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు మహా శివుడిని దర్శించుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పురాతన శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయంలో, మణుగూరు ఏరియా పీవీ కాలనీ శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయం, కొండాయి గూడెంలోని శ్రీ మహా శైవ క్షేత్రంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున గోదావరికి తరలి వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించి అక్కడి నుండి శివాలయాలకు వెళ్లి మహా శివుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, శివలింగ పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద ఆలయ కమిటీల నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేంగా ఏర్పాట్లు చేసి అన్ని సౌకర్యాలు కల్పించారు. మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మణుగూరు డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో సీఐ ముత్యం రమేష్, ఎస్సైలు పురుషోత్తం సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. మణుగూరు వాసవీ, వనిత వైభవం క్లబ్ల సంయుక్త ఆధ్వర్యంలో మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయం వద్ద మజిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దానధర్మ ట్రస్ట్ నిర్వహకురాలు గంటా రాధ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రభలతో మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయానికి ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయాల కమిటీల నిర్వహకులు పాల్గొన్నారు.



# హిమంతో 'హిరణ్య' స్వామి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి **18** – ప్రభాతవార్త:

బాలుడే కానీ అందరితో శబాష్ అనిపించుకున్నాడు... మణుగూరు సింగరేణి స్కూల్లో నాల్గవ తరగతి చదువుతున్న బి.సాయిదర్శన్ మదిలో ఒక ఆలోచన వచ్చింది. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఏదో ఒక కొత్తగా చేయాలనే ఆలోచన పుట్టింది. వెంటనే ఏం చేయాలి... ఎలా చేయాలని ఆ విద్యార్థి ఆలోచించసాగాడు.. మట్టితో, లేదా పేపర్లతో, థర్మకోల్తో.. ఇలా అన్నింటిని ఆలోచించి ఇవన్నీ రొటిన్గా అందరూ చేసేవే... కానీ నేను ఎవరూ చేయనట్టుగా కొత్తగా ఒక శివలింగాన్ని చేద్దామని తలంచాడు. శివనామస్మరణతో మొదలు పెట్టాడు. వెంటనే తనకు ఒక ఉపాయం తట్టింది. అనుకున్నదే తడవుగా శివలింగాకారాన్ని ఎప్పుడూ చూస్తునే ఉంటాం కాబట్టి ఆ శివలింగం ఎలా ఉంటుందో తన మనస్సులో అనుకున్నాడు. వెంటనే కింది భాగం, మధ్య భాగం, పైన లింగాకారం ఇలా మూడు భాగాలుగా చేయడానికి స్టీల్ పాత్రలు వాడాడు. రెండు గిన్నెలలో, ఒక గ్లాసులో నీళ్లు పోసి డీప్ ఫ్రిజ్లో ఉంచాడు. డీప్ ఫ్రీజ్లో నీళ్లు గడ్డకట్టిన తరువాత వాటిని చూసి బయటికి తీశాడు. వెంటనే ఆ పాత్రల నుంచి ఐస్ ముక్కలను తొలగించి ఒకదానిపై ఒకటి పేర్చి అద్భుతమైన శివలింగాన్ని సదరు చిన్నారి తయారు చేశాడు. అయితే అప్పటి వరకు తాను ఏం చేస్తున్నాడో కూడా చెప్పలేదు. మొత్తం పూర్తి అయిన తరువాత తన తల్లిదండ్రులకు చూపించాడు. శివరాత్రి నాడు శివయ్య దర్శనం కలిగిందంటూ వారు ఆనందం, ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. వెంటనే ఈ విషయాన్ని తమ ఇరుగుపొరుగు వారికి, బందుమిత్రులకు తెలపడంతో పాటు ఆ శివలింగాన్ని ఫోటోలు తీసి వాట్సాప్లో బందుమిత్రులకు పంపించారు. ఇది చూసిన వారంతా ఆ విద్యార్థి ఆలోచనను మెచ్చుకున్నారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని అంటారు కదా... అలా శివయ్య ఆజ్ఞతోనే హిమంతో అద్భుతమైన శివలింగాకారం వచ్చిందంటూ అందరూ చిన్నారిని అభినందించారు. కుటుంబ సభ్యులంతా మంచుతో తయారు చేసిన శివలింగానికి పూజలు చేశారు.



# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

***మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:***

మణుగూరు మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ సమీపంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీవీ సుబ్బారెడ్డి, ఏఎం చారి, నిట్టా జీవరత్నం, శంకరాచారి, నర్సింహాచారి, కటూకూరి శ్రీనివాసరావు, గోసుల శ్రీను, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధుకూమార్ తదితరులు పాల్గొన్నారు.



## రోటరియన్ బసబ్ ఘోష్‌కు సన్మానం



**సారపాక, ప్రభాతవార్త :**
ఐటీసీ అనుబంధ సంస్థ అయినా రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక వారి ఆధ్వర్యంలో స్థానిక ఐటీసీ ఆడిటోరియం ఆవరణలో సీనియర్ రోటరియన్ సబస్‌ఘోష్‌ను శనివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ రోటరియన్ టి.ఎస్.భాస్కర్ మాట్లాడుతూ .. బసబ్‌ఘోష్ సమాజానికి చేసిన సేవను గురించి కొనియాడారు. అనంతరం రోటరీయన్ సత్యనారాయణ తమ వంతు సహాయార్థం బాలికల ఉన్నతి కొరకు లక్ష రూపాయల విరాళాన్ని గర్ల్స్ చైల్డ్ వెల్ఫేర్ కోసం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటెరియన్ సిదార్థ మహంతి పాల్గొని బస్‌ఘోష్ చేసిన మంజి పనులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి డా.విజయ్‌కుమార్, రాంబాబు, ఏ.కే.దాసు, ఉమామహేశ్వరరెడ్డి, ఎం.వీ.వీ.రెడ్డి, శ్యాంప్రసాద్, షేక్ భాషా, రవిశంకర్, మరదన శ్రీనివాస్, సాయిరాం, గుత్తేదారులు దుర్గాప్రసాద్, యు.వీ.రావు, ప్రసాద్, సుధాకర్‌రెడ్డి, ఆర్.దుర్గాప్రసాద్, సత్యనారాయణ, రోటరాక్టర్స్ ఖాదర్‌వలి, మురళి, వెన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**-ఏటిడివో నర్సింహారావు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలంలోని ఐటిడిఏ కార్యాలయం పక్కన ఉన్న గిరిజన భవనంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని పురస్కరించుకుని బంజారా నాయకులు, గిరిజన నాయకులందరూ కలిసి భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఏటిడివో నర్సింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. స్వాతంత్ర్యం రాక ముందు బ్రిటిష్ వారి అరాచకాలకు సామాన్య ప్రజలకు అణిచివేతకు గురి అవుతున్నందుకు వారిని ఎదిరించడానికి బంజారాలందరిని ఏకం చేసి వారిని అడ్డగించిన ధీరుడు సంత్ సేవాలాల్ అని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఆయన బంజారాలను ఏకం చేసి అందరిని ఒక తాటిపై నడిపినందుకు ఆయన సేవలను మార్గదర్శకంగా తీసుకుని ఆయన జయంతి రోజున భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించి ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడా ఉద్యోగ, ఉపాధ్యాయులు కృష్ణ, బన్సీలాల్, హరిశ్చంద్రనాయక్, గోవింద్, నాగులు, వీరన్న, సైదులు, బావసింగ్, సుదరు, భీష్మా, మోహన్‌లాల్, తారాచంద్, పూజారులు భిక్షం, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



# శివనామస్మరణతో మారుమ్రోగిన చిన్నఅరుణాచల క్షేత్రం

**-దుమ్ముగూడెంలో గోదావరి వద్ద నందులకు ప్రత్యేక పూజలు**

**-సీతారాంపురం, చిన్నబండిరేవు శివాలయాలలో మహాశివరాత్రి పూజలు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్రంలో, పలు దేవాలయాల్లో శివనామస్మరణతో మారుమ్రోగింది. చిన్న అరుణాచల క్షేత్రంలో ఉదయం నుండి విశేష అభిషేకాలు, మహాన్యాసపూర్వక, ఏకాదశ రుద్రాభిషేకం, జ్యోతిర్లింగాలకు భస్మాభిషేకం, స్వామి వారి కళ్యాణం, తదితర కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో శాస్త్రయుక్తంగా నిర్వహించారు. అరుణాచలేశ్వర స్వామి వారిని అర్ధనారీశ్వర అలంకారంతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్రానికి వెళ్ళి శివలింగాలకు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సీతారాంపురం గ్రామంలో ఉన్న శివాలయంలో, బండిరేవు గ్రామంలో ఉన్న శివాలయంలో భక్తులు మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**-దుమ్ముగూడెం నందులరేవులో పూజలు**

దుమ్ముగూడెం గ్రామ సమీపంలోని గోదావరి వద్ద నందులరేవు సమీపంలో శివాలయం వద్ద నందులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమీప గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి నందుల చుట్టూ ప్రదక్షణలు చేసి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముగిసిన సమ్మక్క సారలమ్మ గ్రాంట్ వాటీబాల్ టోర్నమెంట్



**చర్ల, ప్రభాతవార్త :**
సమ్మక్క సారలమ్మ గ్రాంట్ వాటీబాల్ టోర్నమెంట్ శనివారంతో విజయవంతంగా ముగిసాయి. మొదటి విజేతగా చర్ల మండలం సుందరయ్య కాలనీ నిలవగా రెండవ బహుమతి దుమ్ముగూడెం మండలం మారేడుబాక, మూడవ బహుమతి సుబ్బంపేట యువత దక్కించుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు కొర్సా వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతుల ప్రధానం చేశారు. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్, తెరాస మండల అధ్యక్షుడు సాయం రాజారావు, రైతు క్లబ్ ఛైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు, సీపీఐ నాయకులు కుంజా శ్రీనివాసరావు, ఏఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, ఏఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పాండు హేమసుందర్, టోర్నమెంట్ కమిటీ నెంబర్స్ నూప నాగేశ్వరరావు, సోంది మల్లూరు నూప రమేష్, సోయం శ్రీను, మేడం విజయ్‌రామ్, పీఈటీ పోడియం సుధాకర్, పోడియం శ్రీను, ఈశ్వర్, సరియం లిల్లీ చర్ల, దుమ్ముగూడెం క్రీడాభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పినపాక మండలంలో శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తజనం

**పినపాక, ప్రభాతవార్త :**
పినపాక మండలంలోని శైవక్షేత్రాలు శ్రీమహాశివరాత్రి పర్వదినం, శని త్రయోదశి, మాస శివరాత్రి ఒకే రోజు రావడంతో అత్యంత పుణ్యమైన రోజు కావడంతో శనివారం ఉదయం నుండి భక్తులు పోటెత్తి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకతీయుల వంశస్తుల కాలంలో నిర్మించిన శ్రీఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం ఆవరణంలో వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి దంపతులు సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వయంభు శ్రీ ఉమా నీలకంఠ స్వామికి ఏడూళ్ళ బయ్యారం గ్రామానికి చెందిన కుంజా కృష్ణదొర, మంగ దంపతులు గోవులను దానంగా సమర్పించారు. అదేవిధ:గా శ్రీ ఉమా నీలకంఠ స్వామివారిని మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, స్థానిక సీఐ. రాజగోపాల్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సబ్ ఇన్స్‌పెక్టర్ నాగుల్‌మీరాఖాన్ పాల్గొన్నారు. అదేవిధంగా పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తన అనుచరులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు పోలిబోయిన శ్రీనివాణి, ములుగు నియోజకవర్గ శాసనసభ్యురాలు సీతక్క కుమారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనసరి సూర్య తమ అనుచరులతో ఆలయంలో శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## శివాలయంలో పూజలు నిర్వహించిన ఎంపీపీ దంపతులు

**పినపాక, ప్రభాతవార్త :**



శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మంల పరిధిలోని సీతంపేటలో గల కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ రాజరాజేశ్వరి స్వామి ఆయలంలో మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ దంపతులు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంపీపీ గుమ్మడి గాంధీ దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# పరకాల వార్త

# భక్తవ శంకరుడికి ప్రణమిల్లిన భక్తులు

## ఘనంగా శివరాత్రి వేడుకలు
## ఉపవాస, జాగరణ దీక్షలు
## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

పరకాల, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)

మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని పరకాల డివిజన్‌లోని పలు ప్రాంతాలలో గల శైవ క్షేత్రాలు భక్తుల శివనామస్మరణలతో మారుమ్రోగాయి. పరకాల పట్టణంతో పాటు ఆయా మండలాల్లో శైవాలయాలు ఎంతో ప్రసిద్ది చెందడంతో పాటు పురాతన శివాలయాలు కావడంతో భక్తులు మహాశివరాత్రి సందర్భంగా ఈశ్వరుడిని దర్శించుకోవడానికి భారీగా తరలివచ్చారు. మహాశివరాత్రి పర్వదినం శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు అత్యంత ఉత్సాహంగా శివరాత్రి వేడుకల్లో



పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే శివాలయాలు ఓం నమో శివాయ స్మరణలతో మారుమ్రోగాయి. ఆలయ ప్రదర్శన అర్చకులు రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కళ్యాణోత్సవం చేశారు. దేవాలయాలకు భారీగా ఈశ్వరుడిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు రద్దీగా ఉండడంతో గంటల పాటు క్యూలో భారులు తీరారు. శివాలయాలకు తరలివచ్చిన భక్తులు శివలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పరకాల పట్టణంలోని భవాని సహిత కుంకుమేశ్వస్వామి దేవాలయం, పాత శివాలయం, చెన్నకేశవస్వామి ఆలయంతో పాటు గుడిమిట్ట స్వామి దేవాలయాల్లో భక్తులు వేలాదిగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. శివుడికి ఇష్టమైన పాలు, పంచదారం, నెయ్యి, పెరుగు తేనెతో శివలింగానికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏ దేవాలయంలో చూసిన భక్తులు రద్దీ ఉండడంతో పాటు హర హర మహాదేవా శంభో శంకరా... అనే స్మరణలతో దేవాలయాలు హోరెత్తిపోయాయి.

**జనసంద్రమైన శివాలయాలు...**

డివిజన్ వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో మహాశివరాత్రిని పురస్కరించుకొని శనివారం తెల్లవారు జామునండే శివాలయాలకు చేరుకొని శివుడిని దర్శించుకునేందుకు భారీగా తరలి రావడంతో శివాలయాలు భక్తులతో జనసంద్రమయ్యాయి. యువతి, యువకులు, మహిళలు, ఎక్కువగా దేవాలయాలకు తరలి రావడంతో భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. భక్తులు రానున్న నేపథ్యంలో ఆయా దేవాలయాల పాలకవర్గం, అధికారులు మహాశివరాత్రి వేడుకలకు భక్తులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించారు. ఎండవేడిని కూడా లెక్కచేయకుండా భక్తులు దైవ దర్శనానికి గంటల పాటు భారీకేడ్ల మధ్య బారులు తీరి ఎదురు చూశారు. ఎక్కడా చూసిన భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో దేవాలయాలు జనసంద్ర మయ్యాయి

**ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లింపు....**

మహాశివరాత్రి సందర్భంగా దేవాలయాల్లో భక్తులు శివుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు మొక్కులు చెల్లింపులు జరపడం కనిపించింది. కొంత మంది భక్తులు రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు సుముఖత చూపారు. పరకాల పట్టణంలోని కుంకుమేశ్వర ఆలయం వద్ద భక్తులు గోవుకు పసుపు, కుంకుమలతో అలంకరించి పూజలు నిర్వహించారు. దేవాలయాల్లో భక్తులు శివుడిని దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**విద్యుత్ వెలుగుల్లో శివాలయాలు...**

డివిజన్‌లోని పలు శివాలయాలు మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో ప్రత్యేక ఆకర్షణగా ఉండేందుకు విద్యుత్ లైట్లతో అందంగా అలంకరింప చేశారు. రాత్రివేళల్లో దేవాలయాలు విద్యుత్ కాంతులతో భక్తులను ఎంతగానో ఆకిర్షిస్తున్నాయి. రెండు మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి వేడుకలకు నిర్వాహకులు ప్రత్యేకంగా దేవాలయాలను రంగులతో ప్రత్యేక ఏర్పాట్లతో అలంకరించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...**

మహాశివరాత్రిని పురస్కరించుకొని పట్టణంలోని కుంకమేశ్వర దేవాలయం వద్ద శనివారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భక్తి పాటలు, అలాపన, భక్తి పాటలకు నృత్యాలు చేయడంతో పాటు ప్రత్యేకంగా కళాకారులు తమ కళారూపాలను ప్రదర్శించడంతో భక్తులు రాత్రి ఉపవాసాల దీక్షలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.

## పరమేశ్వరుడి దీవెనతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి
### సీఎం కేసిఆర్ నేతృత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి
### శివ పూజల్లో తరించిన ఎమ్మెల్యే దంపతులు

పరకాల, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)



పరమేశ్వరుని దీవెనతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో అన్ని రంగాల్లో రాష్ట్రం, దేశం అభివృద్ధి జరగాలని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే చల్లా జ్యోతి ధర్మారెడ్డి దంపతులు పలు శివాలయాలను సందర్శించి భక్తి పూర్వకంగా పూజలు చేశారు. హన్మకొండలోని వేయి స్తంభాల దేవాలయం శ్రీ రుద్రేశ్వరస్వామి, కోటిలింగాల ఆలయం, జనగామ జిల్లా పాలకుర్తి శ్రీసోమేశ్వరలక్ష్మీ నరసింహస్వామి ఆలయం, పరకాల పట్టణంలోని భవాని కుంకుమేశ్వరస్వామి దేవాలయంలో కుటుంబ సమేతంగా దర్శించుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఈ మేరకు ఆయా ఆలయాల్లో అర్చకుల ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని ఆ పరమేశ్వరుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. శివరాత్రి రోజున స్వామివారిని ఉపవాస దీక్షిత ప్రజలందరు భక్తి శ్రద్ధలతో కొలస్తారని ప్రజలందరు సు:ఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆలయంలో పూజలు అన్నదానం చేసిన బీఆర్ఎస్ నేతలు

పరకాల, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)

పరకాల మున్సిపల్ పరిధిలోని సీతారాంపురం తాటి వణంలో వెలసిన నాగమయ్యదేవాలయంను శనివారం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో పట్టణ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తుల ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. జిల్లా రైతుబంధు కమిటీ కన్వీనర్ బొల్లె బిక్షపతి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మడికొండ శ్రీను, పిఏసిఎస్ మాదారం చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, నాయకులు బిష్ను రవి, బొచ్చు జితేందర్, చెరిపల్లి సునీత, శంకర్, బీసీ సెల్ పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు మునుకుంట రాజు, మేకల వినయ్, ఆకునూరి అవినాష్, డాక్టర్ బొచ్చు విజయపాల్, గౌడ సంఘం నాయకులు గునిగంటి రవి, గునిగంటి బిక్షపతి, పోశాల సాంబయ్యలు, బుర్ర శ్రీనివాస్, గోపు సంజీవ, అపడా శ్రీధర్, అడపా రామన్న, నరేళ్ల శ్రీనివాస్, గోపు దేవేందర్, కానుగుల మొగిళి, కానుగుల రామన్న, బొమ్మ రాజు, బండి మహేందర్, బండి సంతోష్‌లు పాల్గొన్నారు.



## భూకబ్జాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)



టిఆర్ఎస్ నాయకులు భూకబ్జాదారులు అని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ హాథ్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో బహిరంగ సభలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ అనడం పోయి పొరపాటున మహబూబ్‌నగర్ అనాలనిఅనడని దానికి రాయపర్తి ఎంపీపీ చెప్పుల దండ రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు వేస్తా అని వాఖ్యానించడం సరికాదన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని తిట్టే అర్హత ఎంపిపికి ఉందా అని ప్రశ్నించారు. మండలంలోని తిర్మాలాయపల్లి గ్రామంలో 370/3, 374/4, 374/5 సర్వే నెంబర్లు గల అసైండ్ భూమిని బినామీల పేర్ల మీద పట్టా చేసిన బీఆర్ఎస్ నాయకులుపట్టా చేసుకున్నారని వాటికి సాక్షాదారాలు ఉన్నాయనీ, భూకబ్జా చేశారని నిరూపించుతాము. ఇప్పుడు చెప్పుల దండా ఎవరు వేసుకోవాలో చెప్పాలని అన్నారు. ఎస్సీలు, బీసీలు బాగుపడుతారని దురేద్దేశంతో తిర్మాలాయపల్లి గ్రామంలో 50 డబుల్‌బెడ్‌రూమ్‌లు ఇస్తే కాంట్రాక్టు చేజిక్కించుకొని కట్టకుండా వదిలేసిన ద్రోహి ఎంపిపి జినుగు అనిమిరెడ్డి. రాయపర్తి నుంచి తీర్మాలయపల్లి వరకు సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు కాంట్రాక్టును తీసుకొని నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా నత్తనడకన పరిచేశారని అన్నారు. మండల వ్యాప్తంగా వేసిన ఫార్మేషన్ రోడ్డుఉను తూతూమంత్రంగా వేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టి బీఆర్ఎస్ నాయకులు నీతులు మాట్లాడటం సిగ్గు చేటన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పరిశీలించిన నాయకులు

రాయపర్తి, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)



మండలంలోని తిర్మాలా యపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీనర సింహస్వామి దేవాలయున్ని శనివారం బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు. మార్చి 1వ తేదిన లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహనాయక్, మండల రైతు బంధు అద్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి. నయీమ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ అక్తర్‌పాషా, స్థానిక సర్పంచ్ జాగవెల్లి అనంత ప్రసాద్, ఉప సర్పంచ్ గుడి యుగేందర్‌రెడ్డి, రైతు కోఆర్డినేటర్ మైబురెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు గజవెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

రాయపర్తి, ఫిబ్రవరి 18, (ప్రభాతవార్త)

రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రాయపర్తి మండలంలోని సన్నూరు గ్రామంలో 100 ఎకరాల భూమి కబ్జా చేసారని తప్పుడు ఆరోపణలు చేస్తూ, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గౌరవానికి భంగం కలిగిస్తూ మాట్లాడిన వైఎస్ఆర్ టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సన్నూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తక్షణమే మంత్రి ఎర్రబెల్లికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# శివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కుటుంబ సమేతంగా హనుమకొండలోని వేయి స్తంభాల, గుడి రుద్రేశ్వరస్వామి వారిని దర్శించుకొని మహ భిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం చీఫ్‌విప్ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం మహాశివుడికి ప్రత్యేక పూజలు నిర్వ హించామని తెలుపుతూ, శివుని ఆశీస్సులతో ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తు న్నారని తెలుపుతూ అదేవిధంగా కేసిఆర్ పాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారో గ్యాలతో అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని మహా శివుడిని ప్రార్థించామని తెలిపారు. తదనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు.



# బీసీ కులాలు సంఘటితం కావాలి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర రవి**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: కొలనుపాక జరుగుతున్న మేరు సంఘం రాష్ట్ర మహాసభకు మేరు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో తరలి వెళుతున్న హన్మకొండ జిల్లా మేరు సంఘం సభ్యుల వాహనాలకు హన్మకొండ ఫాతిమానగర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరీ కృష్ణ జెండా ఊపి వాహా నాలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా బైరి రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 60 ఉన్న బీసీలను అన్ని పార్టీలు అనిచి వేస్తున్నాయి. అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కేవలం 6- 7 శాతం ఉన్న అగ్రవర్ణాలకే పెద్ద పీట వేస్తున్నాయని అన్నారు. కాబట్టి రాష్ట్రములో ఉన్న 136 బీసీ కులాలు సంఘటితం అయ్యి రాభోయే రోజుల్లో రాష్ట్రములో బీసీ రాజ్యాధికారం వచ్చే విధంగా ఉద్యమం చెయ్యాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, మేరు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు తాళ్ల దయానంద్, రాపర్తి సుధాకర్, గట్ల రమేష్, గట్ల నాగేశ్వరరావు, గూడూరు బాలాజీ, కర్రె రవీందర్, సుధాకర్, తాళ్ల శ్రీనివాస్, గట్ల వేణుమాధవ్, బొమ్మదేని రామ్మో హన్, రమేష్‌లతో పాటు 200 మంది సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో గీతకార్మికుడు మృతి

బచ్చన్నపేట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త : విద్యుత్‌షాక్ సర్క్యూట్‌తో గీతకార్మికుడు బండకింది నం సింహులుగౌడ్ (40) మృతిచెందిన సంఘటన మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు ఎలిపిన వివరాల ప్రకారం బసిరెడ్డిపల్లి గ్రామానికెందిన గీతకార్మి కుడు బండకింది నరసింహులుగౌడ్ రోజువారిలా కల్లుగీసేందుకు వెళ్లడం జరిగిందని, బసిరెడ్డిపల్లి శివారు లోని వ్యవసాయ బావివద్ద బండారి రాజయ్య అనే రైతు తనకున్న భూమిచుట్టు కనీలు వేసి ముళ్లకంచె వైరు చుట్టి ఉందని, రైతు రాజయ్య సాయంత్రం వేళ స్టార్టర్‌నుంచి వైరుకు షాక్‌సర్క్యూట్ పెట్టి వెళ్తారని అన్నారు. ఇది గమనించక గీతకార్మికుడు నరసిములుగౌడ్ ఫినిషింగ్ వైరు పక్కన వెళ్ల తుం డగా పొలం నీటి పదనుతో ఉండ దంతో విద్యుత్ షాక్‌కు గుర్రై అక్కడ క్కడే మృతిచెందాడు. గీతకోసం వెళ్లిన గౌడన తిరిగి ఇంటికి రాక పోయేసరికి వెళ్లిచూడగా మృతి చెందాడని తెలిపారు. మృతు డికి భార్య లావణ్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ సృజన్‌కుమార్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఒకరి మృతుడికి కారనమైన, విద్యుత్ ఆక్రమణ చౌర్యంకు బాధ్యుడైన రైతుపై విద్యుత్ అధికారుల ఫిర్యాదుమేరకు చర్యలు తప్పవని తెలిపారు.






## మెట్టు రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న రావుపద్మ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మడికొండలోని మెట్టుగుట్ట రామలింగేశ్వరస్వామి వారిని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.



## వెయిస్థంబాల ఆలయంలో నాయిని ప్రత్యేక పూజలు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రలంతా సు:ఖ సంతోషాలతో ఉండేలా మహాదేవున్ని ప్రార్థించినట్లు ఆయన పొర్కొన్నారు. ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె రాహుల్‌రెడ్డి, తోట పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో కన్నుల పండువగా శివకళ్యాణం

**-భక్తులతో కిక్కిరిసిన గణపేశ్వరాలయం..కోటగుళ్లు**

**-విద్యుత్ కాంతులతో వెదజిల్లిన కాకతీయుల కట్టడం**

**-పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు, భూపాలపల్లి అదనపు ఎస్పి శ్రీనివాసులు**

**-అర్ధరాత్రి వరకు కొనసాగిన సాంస్కృతిక కార్యక్రమాలు**





గణపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం గణపేశ్వరాలయం కోటగుళ్లలో మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివకళ్యాణ మహోత్సావాన్ని అంగరంగ వైభవంగా ఆలయ పరిరక్షణ కమిటీ నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి ఉదయం గణపతి పూజతో ప్రారంభమై మధ్యాహ్నం 12గంటల వరకు ప్రత్యేకాభిషే కాలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామివారికి రంగురంగుల పుష్పాలతో ప్రత్యేక అలంక రణ నిర్వహించిన అనంతరం రాత్రి 8గంటలకు శివకళ్యాణ మహోత్సావాన్ని నిర్వహించారు. శివ కళ్యాణంలో ఆలయ ధర్మకర్తలు అట్లూరి పావన రాజ్యలక్ష్మీ, వెంకటలక్ష్మీ నరసింహ రావు, వరకాల లలిత నర్సింగ్ హోం నిర్వాహకులు డా.లలితా దేవి-రాజేశ్వర ప్రసాద్, వరంగల్ ఎంజిఎం ప్రొఫెసర్ కోడూరి నవీన్ కుమార్ సుమతి దంపతులు కళ్యాణంలో పాల్గొని శివ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు, యువతి, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆటపాటల మధ్య అర్ధరాత్రి వరకు కొనసాగించారు. రాత్రి 12గంటలకు లింగోద్భవ సమయంలో గణపేశ్వర స్వామికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు నరేష్ అందజేశారు. శివ కళ్యాణ మహోత్సవానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, భూపాలపల్లి అదనపు ఎస్పి వరికోలు శ్రీనివాసులు, సుల్తానాబాద్ తాసీల్దార్ అంబటి రజిత-సురేష్, చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్, స్థానిక సర్పంచ్ దేవేందర్ గౌడ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవలను అందించారు. అదేవిధంగా గణపురం ఎస్‌ఐ అభినవ్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేశారు. ఆలయంలో మహాశివరాత్రి వేడుకను అర్ధరాత్రి 3గంటల వరకు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈకార్యక్రమంలో జిల్లాలోని వివిధ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# వాగ్ధానాలను నెరవేర్చడంలో కేసిఆర్ పూర్తిగా విఫలం

**నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారని మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ అన్నారు. శక్తి కేంద్ర ఇంచార్జి కూనమళ్ల పృద్విరాజ్, బూత్ అధ్యక్షులు వాళ్లజి నరేందర్, ఠాగూర్ విజయ్‌సింగ్ అధ్యక్షతన శుక్రవారం రాత్రి నర్సంపేట పట్టణ కేంద్రంలోని శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గటిక మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైనారని ఆరోపించారు. కేసిఆర్ ప్రబుత్వం ప్రజలకు కుల భవనాలు ఇస్తానని చెప్పి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ప్రజలను మభ్యపెడుతూ వస్తోందన్నారు. ఇంకెంతో కాలం వారి మాటలను ప్రజలు నమ్మలేరని అన్నారు. ఇప్పటికే మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి మందు మీద ఆధారపడి ఈ రాష్ట్రాన్ని నడుపుతున్నారని భూకబ్జాలు చేస్తూన ఎమ్మెల్యే చూసి చూడనట్టు ఉన్నారని అన్నారు. మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను తన ఖాతాలో వేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నదని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. బాల్నె జగన్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత ముఖ్య మంత్రి కేసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడ్డది తెలంగాణ వచ్చిన ఈ రాష్ట్ర ంలో ప్రజలకు ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు, బస్సు చార్జీలు, రిజిస్ట్రేషన్ ఫీజులు, నల్లా పన్నులు పెంచి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో అగ్రదేశాలు వ్యాక్సిన్ ప్రజలకు అమ్ముకుంటే నరేంద్రమోడి కరోనా సమంలో దేశ ప్రజలకు ఒకటి కాదు రెండు కాదు మూడు వ్యాక్సిన్లు ఫ్రీగా ఇప్పించారు. వీధి వ్యాపారులకు పదివేల చొప్పున ఇచ్చి ఆదుకున్నారు. జీరో అకౌంట్ ఉన్నవారికి ప్రతీ ఒక్కరికి 500 చొప్పున ఇచ్చారు. ఈ రోజు వరకు రేషన్ బియ్యం ఫ్రీగా



ఇస్తున్నారని ప్రజల ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపల్లి రాజు, రామాంజనేయులు, ఉపాధ్యక్షులు మల్యాల, ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వీరప్రకాష్, మల్యాల సాంబమూర్తి, శీలం సత్యనారాయణ, బిజెవైఎం నర్సంపేట అధ్యక్షులు గూడూరు సందీప్, మహిళా మోర్చా అధ్యక్షురాలు నకినబోయిన అమల, చింతం విజయ, రాణి, కవిత, వివిధ శక్తి కేంద్ర ఇంచార్జిలు పోలింగ్ బూత్ అధ్యక్షులు మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మతోన్మాధ ఫాసిస్టు పాలనకు చరమగీతం పాడాలి

**నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

దేశంలో నెలకొన్న మతోన్మాధ ఫాసిస్టు పాలనకు చరమగీతం పాడాలని అది కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యత ద్వారా మాత్రం సాధ్యం అవుతుందని యసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం సీనియర్ నాయకులు నర్ర ప్రతాప్ అధ్యక్షతన ఓంకార్ భవన్‌లో నిర్వహించగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి మతం ఎజెండాతో మెజారిటీ ప్రజలను విభజించి విభజన రాజకీయాలతో అధికారం చెలామణి చేస్తున్న మోదీపాల పాలనాలో ప్రజల మౌళిక సమస్యలను విస్మరించి కేవలం కార్పొరేట్ సంపన్న వర్గాల ప్రయోజనాల కోసం తీసుకున్న సంస్కరణలు బ్యాంకులు, జీవిత భీమా సంస్థలు అనేక పబ్లిక్ రంగ సంస్థలు దివాళా తీయిస్తున్న అదానిని కాపాడే విధంగా



సంపదను పోగుచేసిన అదానితో మోది కుమ్మక్కు అయి దేశంలో మత ఎజెండాతో పాలనను చేస్తూ మేధావులను, కళాకారులు, రచయితలు, జర్నలిస్టులను, రాజకీయ పార్టీల కార్యక్రమాలను సీబీఐ కోర్టులు, ఐడీ ఎలక్షన్ కమీషన్, ప్రభుత్వం మొత్తం యంత్రాంగంను రాజ్యాంగ విలువను కాలరాచి రాజ్యాంగంను రద్దు చేసి మనుస్మృతిని తీసుకురావాలని చేస్తున్న ప్రయత్నాలు ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వంలను తన ఫాసిస్టు ఆలోచనతో ప్రజాస్వామ్య విలువలతో తిలోదకాలు ఇచ్చి ఎన్నికల రంగాన్ని అత్యంత ఖరీదైన సరుకుగా మార్చి మనువాద దుర్మార్గమైన పాలనను తీసుకొని వస్తున్న ఈ సమయంలో దేశం ముందు కమ్యూనిస్టు, అంబేద్కర్ పూలే, ఫెరియాల్, బుద్ధిష్ట శక్తులు, అన్ని దోపిడి పాలకవర్గంకు వ్యతిరేకంగా నూతన ఆర్థిక సంస్కరణలకు వ్యతిరేకంగా, పర్యావరణ పరిరక్షణకు కృషి చేసే శక్తులు అన్ని ఐక్య వైదికపైకి రావాలని ఎంసిసిఐయు అఖిలభారత ఐదవ మహాసభల తీర్మానం చేసిన విధంగా రాజకీయ లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, నాగెల్లి కొమురయ్య, కుసుంభ బాబురావు, వంగల రాగసుధ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శివరాత్రి వేడుకలు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదిన వేడుకలు శనివారం మండలంలో భక్తి శ్రద్దలతో కొనసాగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని చెన్నారావ ుపేట లోని సిద్దేశ్వరాలయంలో భక్తు ల తాకిడి కొనసాగింది. ఉదయం నుండి క్రమేణా భక్తులు తరళివచ్చారు. రాత్రిపూట స్థానిక సిద్దార్థ గురుకుల హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో చేపట్టిన సంస్కృతిక వేడుకలను భక్తులు తిలకించారు. ఎంతో పవిత్ర ‍మైన జాగరణ ఆచ ‍రిస్తూ భక్తులు శివనామన్ని సమ్మరించుకంఉటూ ఆలయంలోనే గడిపారు. ఆలయం వద్ద చేపట్టిన వేడుకలకు మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు తరళి వచ్చారు. ఇందుకు ఆలయ బాధ్యులతో పాటు గ్రామ పంచాయతీ తగిన ఏర్పాట్లు చేపట్టింది. ఆలయ పూజారులు బిక్షపతి శాస్త్రి, సాయిశ్రాస్త్రీ, గణేష్, శాస్త్రీల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కొనసాగాయి.

### లింగాపురంలో.....

కాగా మండలంలోని లింగాపురం గ్రామంలోని కొమురవెల్లి దేవాలయం మల్లికార్జున స్వామి వద్ద మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహి ంచారు. గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ ఆధ్వర్యంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రంతా జాగరణ కొనసా గించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటి వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, వార్డు సభ్యులు సంధ్య, రంజిత్, ఎల్లయ్య, రాజులపాటి అశోక్, వేల్పుల బిక్షపతి, రవీందర్, తప్పెట అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పరపల్లిలో....

అలాగే ఉప్పరపల్లిలోని శ్రీనాగే ంద్రస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. నాగేంద్రస్వామి వద్దకు జిల్లా పాపలతో తరళివచ్చిన కుటుంబ సభ్యులంతా దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద జాగరణ కొనసాగించారు. ఇందులో పరికి పూలమ్మ పరికి ఉమ, కొండ్రెడ్డి విజయ, సుకన్య, రాజేశ్వరి, మనుశ్రీ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పలువురిపై కేసు నమోదు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

దాడి చేసిన ఘటనలో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండాలో అజ్మీర కోటి, అజ్మీర రాజు, అజ్మీర సుగుణలు కుటుంబ కలహాల నేపథ్యంలో అజ్మీర రాందాస్‌పై దాడి చేశాడన్నారు. బాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.




## అంగరంగ వైభవంగా పూజలందుకున్న మహాదేవుడు

**నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



మహాశివరాత్రి పర్వదినం జాగరణం సందర్భంగా మండలంలోని గురిజాల గ్రామంలో పురాతన కాకతీయులు నిర్మించిన శ్రీరామక్క, రుద్రేశ్వర ఆలయం, నాగదేవత రామక్క అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను సర్పంచ్ గొడిశాల మమత సదానందంగౌడ్, మాజీ సర్పంచ్ గడ్డం రమణమ్మ- నర్సింగం, మాజీ నీటి సంఘం చైర్మన్ రవీంద్రచారి, గొడిశాల శ్రీనివాస్, అవారి కనకయ్య, చిందం మనోహర్, కొక్కు సదానందం, వీరబోయిన శ్రీనివాస్, సాంబయ్య, డ్యాగల సంపత్‌తో పాటు గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాలయిన జీజీఆర్‌పల్లె, మధిర, చిన్న గురిజాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు.

### ఖానాపురంలో...

మండలంలోని ధర్మరావుపేట గ్రామశివారు బాలుతండా త్రికూట త్రిలింగేశ్వరస్వామి, కొత్తూరు గ్రామంలోని దుర్గామల్లేశ్వరస్వామి శివాలయాల్లో ఎంపిపి ప్రకాష్‌రావు దంపతులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్‌లు ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఎంపిటిసి సభ్యులు మర్రి కవిత, రామస్వామి, బోడ భారతి, పూలునాయక్, సర్పంచ్‌లు వెన్ను శృతి పూర్ణచందర్, బూస రమ, అశోక్, సొసైటి డైరెక్టర్లు, మేకల కుమారస్వామి, సొంటి లక్ష్మణ్‌నాయక్, రామసహాయం ఉపేందర్‌రెడ్డి, జాటోతు సదర్‌లాల్, బంధారపు శ్రీనివాస్, చంద్రయ్య, పోతురాజు, కరుణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకోర్పోలు శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**నెక్కొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరి ంచుకొని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్వప్న దంపతులు నెక్కొండ మండల కేంద్రంలోని రామాలం, పెద్దకోర్పోలు గ్రామంలో శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ సొసైటి చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ప్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, లావుడ్యా హరికిషన్, చల్ల చెన్నకేశవరెడ్డి, తాటిపల్లి శివకుమార్, సారంగపాణి ఈదునూరి యాకయ్య, కారింగుల సురేష్, బక్కి కుమార్, పెద్దకోర్పోలు సర్పంచ్ మహ్మద్ పాషా, ఎంపిటిసి కర్ర సుకన్య, చెనారెడ్డి, పెద్దకోర్పోలు గ్రామ పార్టీ అధ్యక్షులు బాదావత్ శోభన్, టెంపుల్ చైర్మన్ రామానుజం, జగదీశ్వర్, గ్రామ పెద్దలు ఇంద్రసేనారెడ్డి, బుచ్చిరెడ్డి, మోండెం వీరస్వామి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

### శివనామ స్మరణలతో మారు మ్రోగిన ఆలయాలు

### పోటెత్తిన భక్త జనం



**ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** స్థానిక శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివారాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం 6. గంటల నుంచే స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10. 30 నిమిషాలకు సహస్ర ఘటాభిషేకం భక్తులు మేళతాళాలతో సమీప జంపన్న వంగు నుంచి తీసుకొచ్చిన జలాలతో భక్తుల కోలాహలంతో హరహర మహాదేవ శంభో శంకర అంటూ శివ నామ స్మరణతో సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మాఘ మాసంలో వచ్చే మాస శివరాత్రి మహా శివరాత్రి పర్వదినంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో శివుడిని పూజిస్తూ ఒక్క పొదులు, జాగరణ చేస్తూ శివ నామ స్మరణలు చేస్తారు. సాయంత్రం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలి రావడంతో జన సమూహంతో ఆలయ భక్త జనంతో పోటెత్తింది. రాత్రి 11.59 నిమిషాలకు అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామివారి కళ్యాణ వేద మంత్రోశ్చరణల నడుమ అర్చకులు సిద్దాంతి శర్మ బృంధంచే అంగ రంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయంలో ఆలయ కమిటీ సర్వాంగ సుందరంగా తీర్చి దిద్ది భక్తులకు సకల ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అద్యక్షులు తాడూరి రఘు, భట్టు తిరుపతి, పోరెడ్డి ప్రమీల, చంద్ర బాబు, ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు, పాల్గొన్నారు.

**రామన్నగూడెంలో మహా శివరాత్రి వేడుకలలో ఎస్ఐ దంపతులు**

రామన్నగూడెంలో పవిత్ర గోదావరి నదీ తీరాన వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎ స్ఐ రమేష్ దంపతులు స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఎస్ఐ దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ ఎగ్గడి కోటయ్యు, సర్పంచ్ దొడ్డ కృష్ణ,భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలను ఓటర్లుగా కాకుండా మానవతా దృక్పథంతో చూడండి

### -మాజీ ఎంపీపీ డా.జాడి రామరాజునేత



**ప్రభాతవార్త, కన్నాయిగూడెం :** శనివారం రోజున బిజేపీ బూత్ అధ్యక్షులు రెడ్డిసుమన్ ఆధ్వర్యలో కన్నాయిగూడెంలో మండల కేంద్రంలో లక్ష్మీపురం గుర్రెవుల కన్నాయిగూడెం గ్రామాలలో అనారోగ్యంతో మృతి చెందిన బిమ్మగాని సమ్మక్క వసంపెల్లి వెంకటయ్య అబంరకాని రఘు, కుటుంబాలను పరామర్శించి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిఖ సహాయంలను మాజీ ఎంపీపీ డా.జాడి రామరాజునేత మాట్లాడుతూ .. పేదలకు సహాయం చేయాల్సిన నాయకులే పార్టీలుగా ప్రజలను ఓటర్లుగా కాకుండా మానవతా ధృక్పథంతో చూడాలని అన్నారు. ఇప్పటికైనా మానవతా ధృక్పథంతో ఆదివాసీ దళిత బహుజన వర్గాల నిరుపేదలైన ప్రజలను ఓటర్లుగా మాత్రం చూడకుండా వారి కుటుంబాలలో అనుకోని విషాద సంఘనటలు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా ఆర్థిక సహాయం చేయాలి కానీ పార్టీలుగా ప్రజలను విభజించకూడదని అన్నారు. అదేవిధంగా నా ప్రాణం ఉన్నంత కాలం పార్టీలకు అతీతంగా కన్నాయిగూడెం మండల అభివృద్ధి కోసం ఎంతటి వారినైనా ఎదిరించి కన్నాయిగూడెం మండల ప్రజలు అభివృద్ధినే ధ్యేయంగా పనిచేస్తూ మండలంలోని నిరుపేదలైన ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల వారికి ఎటువంటి విషాద సంఘటనలు జరిగినట్లు తెలిస్తే నాకు ఉన్నంతలో ఎంతో కొంద పార్టీలకు అతీతంగా నాకు తోచిన సహాయం చేయడానికి ముందు ఉంటానని అన్నారు. ఇక్కడ రాజకీయ నాయకులకు, ప్రజలను కోట్ల కోసమే చూడకుండా నిరుపేదలైన కుటుంబాలలో అనుకోకుండా విషాదాలు జరిగినప్పుడు నాయకులుగా, ప్రతినిధులుగా మనావతా ధృక్పదంతో పార్టీలకు అతీతంగా తోచినంత ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీకు అతీతంగా మాజీ ఎంపిపి డా.జాడి రామరాజునేత అనానరు. ఈ సమావేశంలో బిజేపీ మండల యువమోర్చా నాయకులు చిలుముల ప్రవీన్, చిలుమల భాస్కర్, రవీందర్, స్వామి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శివ నామస్మరణతో మారు మ్రోగిన శివాలయాలు

### ఉదయం నుండే ఆలయాలకు పోటెక్కిన భక్తులు

**మంగపేట ఫిబ్రవరి18, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని మహా శివరాత్రి పర్వధినాన్ని పురష్కరించుకుని శనివారం ఉదయం నుండే ఆలయాలల్లో భక్తులు పోటెత్తారు. తెల్లవారు ఝామునుండే గోదావరి నదిలో పుణ్య స్నానమాచరించిన భక్తులు ఆలయాలకు చేరుకుని శివాలయాల్లో ఉన్న దేవుడ్ని దర్శించుకుని పర్వశించి పోయారు.

ఉదయం నుండే భక్తులు శివాలయాల వద్ద దైవ దర్శనానికి బారులు తీరారు. ఆలయాల నుండి వచ్చిన భక్తులు ఉపవాసాలు చేశారు. ఆలయాలల్లో భకు_తలకు





ఇబ్బ ందులు లేకుండా ఆలయ కమిటీల ఆధ ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మంగ ేపేటలో శ్రీఉమా చంద్రశేఖరస్వామి ఆలయంలో తెల్లవారు జామున 3గంటల నుండి 4గంటల వరకు 12గంటల నుండి 1గంట వరకు శని త్రయోదశి సందర్భంగా శనేశ్వరుడి పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం 6గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భజన బృంధంతో కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా రాత్రి 7గంటలకు అమ్మవారికి భక్తులు సమర్పించిన వస్త్రాలను వేలం పాట వేశారు. రాత్రి 11గంటలకు శ్రీఉమాచంద్రశేఖర స్వామి వారి దివ్వ కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. ఈకళ్యాణంలో భక్తులు అభిషేకం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం గ్రామంలోని పుర వీధుల్లో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. ఆలయ కమిటీల వారు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# ములుగు వార్త

## పోటీ పరీక్షల్లో మొదటి రెండు బహుమతులు గెలుపొందిన రాజుపేట పాఠశాల విద్యార్థినులు




**మంగపేట రూరల్, ప్రభాతవార్త :** కోరమండల్ గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ స్కీంలో నిర్వహించ తలపెట్టిన ములుగు జిల్లా స్థాయిలో పోటీ పరీక్షలలో 2021 -2022 గత సంవత్సరంలో జడ్పీహెచెస్ రాజుపేట ఉన్నత పాఠశాల నుండి మొదటి స్థానం కే.మోహన్‌అంజలికి రూ.5వేలు మొదటి బహుమతిగా, ద్వితీయ బహుమతి రూ.3,500లు, తృతీయ బహుమతి ఎస్కే రోజీన గెలుచుకున్నారు. ఇద్దరు విద్యార్థినిలకు జిల్లా స్థాయిలో నగదు బహుమతులుగా శుక్రవారం హనుమకొండ అంబేద్కర్ అభవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిద్దరి విద్యార్థులకు నగదు బహుమతులు తీసుకున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, విద్యార్థులకు అబినందనలు తెలిపారు ఈ కార్యక్రమంకు పాఠశాల ఉపాధ్యాయుడు రంగు ఆనందర్ పాల్గొన్నారు. ఈ ప్రోత్సాహకాలకు పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఇలా మన పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థిని, విద్యార్థులకు మన పాఠశాలకు విద్యాభివృద్ధిలో భాగంగా ఇంకా ముందంజలో ఉండాలని ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ కోరారు. ఇలాంటి పోటీలకు మమ్మేంతగానే ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తున్న రాజుపేట పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**ఏటూరునాగారం రూరల్ , ప్రభాతవార్త :** మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని రామన్నగూడెం శివాలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు గంటల తరబడి శివలింగాన్ని దర్శించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. హిందూ పండుగల్లో మహాశివరాత్రికి ఎంతో ప్రత్యేకత ఉంద.ఇ ఏటా శివపురాణం ప్రకారం పరమశివుడు ఈ రోజు లింగాకారంగా ఆవిర్భభించాడని చెబుతారు. ఆది దేవుడిగా, సర్వజ్ఞుడిగా, భోళా శంకరుడిగా, పరమయూ శివునిగా కీర్తించబడి, పరమాత్మయే ఈశ్వరుడని, పురాణాల్లో చెప్పబడింది. ఇంతటి మహాపవిత్రమైన రోజు సందర్భంగా ప్రత్యేకంటా ఏటూరునాగారం సబ్ ఇన్స్‌పెక్టర్ రమేష్ దంపతులు ఆ పరమశివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా రామన్నగూడెం, ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, సర్పంచ్ దొడ్డ కృష్ణ, శివాలయ చైర్మన్ యగ్గడి కోటయ్యు, రామాలయం చైర్మన్ ఆకుల రాంబాబు, బండారి శంకర్, రమేష్, దొడ్డ పుల్లయ్యు, అర్చకులు పుల్లయ్యచారి, సాయిచందు శివపార్వతులను దర్శించుకుని దేవుని కృపకు పాత్రులయ్యారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**-రాజుపేట శ్రీకొండలింగేశ్వర స్వామి ఆలయంలో మహోత్సవాన్ని వీక్షించి తరించిన భక్తజనం**



మంగపేటరూరల్, ప్రభాతవార్త :

మంగపేట మండలం రాజుపేట గ్రామంలో స్వయంభు శ్రీకొండ లింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణ మహోత్స వాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఇక్కడ శివలింగం స్వయంభుగా వెలవడం గ్రామస్తులు తమ అదృష్టంగా భావిస్తారు. ఈ శివలింగం కాకతీయుల కాలంనాటి శివలింగంగా గ్రామస్తులు గుర్తించారు. ఇట్టి మహోన్నతమైన స్వయంభు శివలింగాన్ని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు పొందడానికి భక్తజనం తండోప తండాలుగా వస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా గ్రామస్తుల సహాయ సహకారాలతో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు యర్రం నరేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బొనుగు హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు సహాయ సహకారాలతో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వ మించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి రాజుపేట గ్రామ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వందల సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు.

# శివానామ స్మరణతో మారుమ్రోగిన అజంజాహీ మైదానం

● శివపార్వతుల కళ్యాణం, రుద్రయాగం, శివలంగోద్భావ అభిషేకాలు ● భక్తి పారవశ్యంతో భక్తులు, విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు ● హాజరైన తూర్పు ఎమ్మెల్యే నరేందర్ దంపతులు, ప్రజాప్రతినిధులు



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం వరంగల్ తూర్పులోని అజంజాహి మిల్స్ మైదానంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణంలో భాగంగా శనివారం సాయంత్రం ఎమ్మెల్యే నరేందర్ వాణి దంపతులు అతి రుద్ర యాగలో పాల్గొని అనంతరం వారికి స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలతో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల కోలాహలం శివనామస్మరణ, భక్తి పాటలు, చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మైదారం దద ్దరిల్లింది. మహాశివరాత్రి సందర్భంగా అత్యంత కళాత్మకంగా భక్తి శ్రద్దలతో ఏర్పాటు చేసిన శివలింగం భక్తుల ందరినీ ఆకర్షించింది. అంతేకాకుండా ఎమ్మెల్యే దంపతులు భక్తులతో కలిసి శివ లింగోదర్భవ సమయాన పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి ఎమ్మెల్యే దంపతులు స్వయంగా మెమెంటోలు బహూకరించి, వారిని గనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి భాగ్య లక్ష్మి కుమారస్వామి, గందె కల్పన, నవీన్, ముష్కమల్ల అరుణ సుధాకర్, చింతాకుల అనిల్, కావటి కవిత, సురేష్, జోషి, ఆకుతోట తేజసవ్విని, శిరీష్, బాలిన సురేషన, భోగి సువర్ణ సురేష్, రాష్ట్ర నాయ కులు నీలం రాజ్‌కిషోర్, చింతాకుల సునీల్, గోరంట్ల మనోహర్, దుబ్బ శ్రీనివాస్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దార్థలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండలంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్‌లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉండి తరగతి గదుల్లో పాఠాలు బోధించిన తీరు ఎంతో ఆకట్టుకుంది. నిత్యం ఉపాధ్యాయులు ఎలా తమ బాధ్యతలను నెరవేరుస్తున్నారో విద్యార్థులు స్వయంగా తెలుసుకున్నారు. ఉదయం నుండే సాయంత్రం వరకు స్వయం పరిపాలన వేడుకలు వైభవంగా కొనసాగాయి. చైర్మన్‌గా రుత్విక, ప్రిన్సిపల్‌గా వర్షిత, వెంకన్న, డీఈవోగా నితిన్‌కుమార్, ఎంఇవోగా అజయ్, ఎంపిడివోగా అంజలి, మణిప్రియ, శ్రీనివాస్‌లు వ్యవహరించారు.

**అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు...**

కాగా ఈ వేడుకలను పురస్కరించుకొని గురుకులంలో విద్యార్థులచే చేపట్టిన సాంస్కృతిక నృత్యపోటీలు ఆకట్టుకున్నాయి. కాగా ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న చెన్నారావుపేట ఎస్ఐ మహేందర్ చేతుల మీదుగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, హెచ్‌ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, కాపరబోయిన రమేష్, మేడి రమేష్, కొండపర్తి కృష్ణమోహన్, వల్ల వేణు, ప్రదీప్, వెంకటేశ్వర్లు, వీరాచారి, గణేష్, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు



**కుసుమ సతీష్ బాబు**

వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18: గ్రేటర్ వరంగల్ మహానగర ప్రజలకు మహాశిరాత్రి సంధర్భంగా వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహాదేవుని ఆశిస్సులతో ప్రజలందరూ సు:ఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వచ్చే సంత్సరం వరకు తెలంగాణలో సుస్థిర పాలన అందించే బిజెపి అధికారింలోకి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న కుటుంబ పాలన పోయి స్వేచ్ఛా స్వాతంత్ర్యం కలిగిచ్చే నరేంద్ర మోడి పాలన రావాలని రాష్ట్ర ప్రజలు ఆ కాలేశ్వరున్ని ప్రార్ధించాలని విజ్ఞప్తి చేశారు.

## అంబరాన్ని అంటిన శివనామస్మారణ

-భక్తి శ్రద్దలతో శివరాత్రి జాగారాలు



నల్లబెల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

హర హర మహాదేవ శంభో శంకర పహిమాం పాహిమాం అంటూ భక్తులు శివనామస్మరణతో శివరాత్రి సంబరాలు మండలంలోని అన్ని గ్రామాలలో అంబరాన్ని అంటాయి. మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో ఉన్న కాకతీయులనాటి పురాతన రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో శనివారం శనిత్రయోదశి పర్వదినంతో పాటు శివరాత్రి పర్వదినం కావడంతో భక్తులు పోటెత్తి పార్వతీ సమేతా పరమేశ్వరున్ని దర్శించుకొని అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీసీతారాచంద్రస్వామి ఆలయంలో వేకువజాము నుండి శనిత్రయోదశి పూజలు, రాత్రివేళ శివలింగానికి సకల అభిషేకాలు నిర్వహించి బిల్వదళ పూజ తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను పూజారులు దొలిగినిమటం రాజకోటయ్యస్వామి, కొండ లక్ష్మణస్వామి, కొండా భాస్కరస్వామి, కొండా కృష్ణస్వామిలు నిర్వహించి స్వామివారిని ఉద్వాసన చేసి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొనగా శివరాత్రి పండుగ వేడుకలు అంబరాన్ని అంటే విధంగా జరిగాయి.

## సెంట్రల్‌లైటింగ్‌ను ఏర్పాటు చేసిన టిపిసిసి సభ్యులు



నెక్కొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండలంలోని సెంట్రల్‌లైటింగ్‌ను సొంటిరెడ్డి ప్రతాప్‌రెడ్డి జ్ఞాపకార్థం టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి 80వేల రూపాయలతో ఏర్పాటు ఏర్పాటు చేశారు. అంతకు ముందు రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మూసిన శ్రీనివాస్, ఈదునూరి సాయికృష్ణ, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకలు



రాయపర్తి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని బస్టాండు ఆవరనంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్‌చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహాచార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, గబ్బెట బాబు, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశినాథం, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్‌రెడ్డి, ఐనవోలు డైరెక్టర్ చిన్నాల ఉప్పలయ్య, సర్పంచ్ నాలమాష సారయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ఉపసర్పంచ్ కొమ్ము రాజు, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, ఎండీ అజ్జర్, పార్టీ ముఖ్య నాయకులు ఉబ్బని సింహాద్రి, ఉపేందర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణపాయంలో సంజీవని

**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సిఐ**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మహానగరం దేశాయిపేట్‌లోని సెంటినరీ బాప్టిస్టు చర్చి చాపెల్ హాల్ నందు నిస్వార్థ సోషల్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంతేజార్గంజ్ సిఐడి మల్లేష్ యాదవ్ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి శరీరంలో రక్తము అనే జీవ ద్రవ పదార్థం ప్రవహించక పోతే జీవితం లేదని మనిషికి ఊపిరి ఎంత అవసరమో రక్తము కూడా అంతే ముఖ్యం, మనిసి ప్రాణాలతో దిన చర్య సక్రమంగా జరగాలంటే రక్త ప్రసరణ ఎంతో అవసరమౌతుందని ముఖ్యంగా రక్తం వెళ కట్టలేనిది ప్రాణాపాయంలో అది సంజీవని అని అన్నారు. అలాగే ప్రమాదాలు జరిగినప్పుడు, శస్త్రచికిత్సలు, స్త్రీల ప్రసవ సమయంలో, శరీరం కాలిన గాయాలప్పుడు, కొన్ని దీర్ఘ రోగాలు పిల్లల థలసేమియా, లుకేమియా, హెమోప్లిజియ,




సికిల్ ఎల్, ఎనీమియ, మూత్ర పిండాల డయాలిసిస్ వంటి సమయాలలో మీరు దానం చేసే ఈ రక్తందాని ఉపపదార్తాలు అవసరమవుతాయని. దానాలన్నిటిలో రక్తదానం కూడా గొప్పది. రక్తం అనే జీవ పదార్థం ఎటువంటి కర్మాగారాలలో తయారు చేయలేనిది అని మనుషులు స్వచ్ఛందంగా వారి శరీరం నుంచి రక్తదానంగా చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. అలాగే మై ఛాయిస్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జె.ఎ.క్రాంతి మాట్లాడుతూ ఒక మనిషి చేసిన రక్తదానం వల్ల నలుగురు రోగుల ప్రాణాలను కాపాడవచ్చు అని ఆరోగ్య వంతుడైన మనిషి శరీరంలో 5 లేక ఆరు లీటర్ల రక్తం ఉంటుంది. అని వివరిస్తూ అందులోంచి 350 మిల్లీ లీటర్ల రక్తం సంంవత్సరంలో మూడు, లేక నాలుగు నెలలకోసారి డొనేట్ చేయవచ్చన్నారు. దీని వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడవని రక్తంలో ఎర్ర రక్త కణాల కీలక పాత్ర పోషిస్తాయని శరీరంలో ఎర్ర రక్తకణాల జీవిత కాలం నూట ఇరవై రోజులు అని రక్తం దానం చేసినా చేయకపోయినా అవి నశిస్తాయి కానుక రక్తదానం చేసినట్లయితే కొత్త రక్తకణాలు తయారై మనిషి ఆరోగ్యంగా ఉంటాడని సూచించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకులు మొహంతి ఆశిష్ మాట్లాడుతూ రక్తాని దానం చేయడం అంటే ఇతరుల ప్రాణాలను కాపాడడమంటే మానవాళికి సేవ చేయడమేనని ఈ రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు జె.ఆర్.విజయ్ కుమార్, బొట్ల జస్టిసన్ గిన్నారం దయాకర్, మేకల సుధాకర్, జన్ను మదుకర్, ఆర్గనైజేషన్ సభ్యులు, మేకల చంటి మేకల భగత్, కేశపాక అశ్వన్, జన్ను నిహాల్, చింటు పాల్గొన్నారు.

# ఆ మహాదేవుని ఆశిస్సులతో అందరూ బాగుండాలి



**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18:** మహాశివరాత్రి సందర్భంగా ఆ మహాదేవున్ని భక్తి శ్రద్దలతో కొలిచే ప్రజలకు ఆ మహాదేవుని ఆశిస్సులతో అందరూ బాగుండాలని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. శివరాత్రి పండగ పురస్కరించుకుని నగరంలోని స్టేషన్‌రోడ్డులో గల కాశీ విశ్వేశ్వర ఆలయంలో యువ నేతాజీ ఫౌండేషన్ ఆద్వర్యంలో భక్తులకు పండ్లు ప్రసాదం వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కుసుమ సతీష్ బాబు సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యులు పండగ సంధర్భంగా భక్తులకు ప్రసాదం వితరణ చేయడం అభినందించ విషయమని వారి సేవా కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని ఆక్షాంక్షించారు. మహాశివ రాత్రి పండగ సంధర్భంగా నగర ప్రజలు సు:ఖ సంతోషాలతో తుల తూగాలని ఈ కార్యక్రమం నిర్వహించిన యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యులకు నగరం ప్రజలకు మహాశివ రాత్రి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుప్పాల శ్రీనివాస్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డికి భారీ గజమాలతో స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు

**కమలాపూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18:**

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వ విఫ్ హోదాలో తొలిసారిగా మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయ కులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. మహాశివ రాత్రి సంధర్భంగా మండలంలోని కమలాపూర్, మాదన్న పేట, గునిపర్తి, అంబాల గ్రామాల్లోని శివరాత్రి సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదగడానికి అంకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రాష్ట్ర సాధకులు బంగారు తెలంగాణ ప్రదాత, నాలుగున్నర కోట్ల ప్రజల జీవ నాడి ప్రజా సంకల్ప నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర మండల నియోజక వర్గ ప్రజలకు మహాశివ రాత్రి పర్వధినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ బండ శ్రీని వాస్, ఎంపిపి తడక రాణి శ్రీకాంత్, జడ్పిటిసి సభ్యురాలు లాండిగ కళ్యాణి లక్ష్మణ రావు, సింగిల్ విండో అధ్యక్షుడు పేరాల సంపత్ రావు, మండల సీనియర్ నాయకులు తక్కల్ల పల్లి సత్యనారాయణ రావు, పింగిళి ప్రధీప్ రెడ్డి, ఎర్రం ఇంద్రసేనా రెడ్డి,



గ్రామ సంర్పంచ్‌లు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 38వ డివిజన్ కిసాన్ మోర్చా అధ్యక్షునిగా ఇనుముల రాజు



**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18:** ఖిలా వరంగల్ లోని 38వ డివిజన్ కిసాన్ మోర్చా అధ్యక్షునిగా ఇనుముల రాజును నియమిస్తూ డివిజన్ అధ్యక్షులు ఎల్లబోయిన చంద్రమోహన్ అద్వర్యంలో నియిమక పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీలో నిబద్ధతతో పని చేసుకుంటూ పోతో గౌరవం దక్కుతుందని రైతుల సమస్యల పట్ల చేసిన కృషిని గుర్తించి జిల్లా పార్టీ తనకు సముచిత గౌరవాన్ని ఇచ్చిందని అన్నారు. జిల్లా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తనపై ఉంచిన నమ్మకాన్ని నిబెట్టుకుంటానని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## ఎల్కతుర్తి మండలంలో ఘనంగా శివారాత్రి ఉత్సవాలు ఏర్పాట్లు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 18:**

మండల కేంద్రంలోని సూరారం, బావుపేట, వల్బాపూర్, దామెర గ్రామంల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి సంధర్భంగా ఆలయాల్లో ఉత్సవాల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. శివ పార్వతుల కళ్యాణ వేడుకలకు గ్రామాల్లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని తమ భక్తిని చాటుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా ఆలయ కమిటి సభ్యులు అదికారులు సకల ఏర్పాట్లు చేసి భక్తులకు శివపార్వతులు ప్రసాదం అందజేశారు. సూరారం గ్రామ శివారులోని సింగరాయ విశ్వేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా శివ కళ్యాణం ఆలయ చైర్మన్ బచ్చు రాజేశ్వర్ రావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బావుపేట రామలింగేశ్వర ఆలయంలో ఆలయ కమిటి అధ్యక్షులు బూర్గుల రామారావు, ఎంపిటిసి ఇంద్రసేనా రెడ్డి సర్పంచ్ దాత రాములు పాల్గొని స్వామి వారి ఆశిస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తంగెడ నగేశ్, సర్పంచ్ సాంమూర్తి గౌడ్, తంగెడ మహెందర్, పిట్ట మహెందర్, గుండేటి సతీష్, బాషబోయిన కొంరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈటెల



**కమలాపూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 18:**

మహాశివరాత్రి పర్వదినం సంధర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మండలంలోని పలు శివాలయాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కమలాపూర్, మాదన్న పేట, గునిపర్తి, అంబాల గ్రామాల్లోని శివరాత్రి సంధర్భంగా ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల బిజెపి అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, కో కన్వీనర్ మాట్ల రమేశ్, హన్మకొండ జిల్లా అదికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, సింగిల్ విండో డైరెక్టర్ పల్లె వెంకట్ రెడ్డి, గునిపర్తి ఎంపిటిసి ఉమా రాజేందర్, హన్మకొండ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షులు బండి కోటేశ్వర్, మండల ధలిత మోర్చా అధ్యక్షులు ఇనుగాల రత్నాకర్, కొలిపాక తిరుపతి, మౌటం రవికుమార్, మౌటం బాబు, ఎండి రాజ్‌మహ్మద్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నైనానందంగా సిద్దేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**బచ్చన్నపేట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
మండలంలోని కొడ్వటూరు స్వయంభు సిద్దేశ్వర ఆలయంలో శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రాతఃకాల సమయం 4.30గంటలకు మహాన్యాస రుద్రాభిషేకం, ఉదయం 6నుంచి 10గంటల వరకు సామూహిక రుద్రాభిషేకములు, మధ్యాహ్నం 12గంటలకు దిష్టికంబం, సాయంత్రం 4గంటలకు భద్రకాళి వీరభద్రేశ్వరస్వామి ఆహ్వానం, బియ్యం సుంకు అనంతరం శివపార్వతుల కల్యాణ మహోత్సవం రాత్రి 7గంటల ఒక్క నిముషాలకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శివ పార్వతుల కళ్యాణానికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి -పద్మలత దంపతులు పట్టువస్త్రాలు అందించారు. కళ్యాణం అనంతరం



రాత్రి 12గంటలకు లింగోద్భవ కాలపూజ, నేటి తెల్లవారుజామున 5గంటలకు అగ్నిగుండాల ప్రజ్వలన నిర్వహించారు. మహిమాన్వితుడైన శివకల్యాణానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు వేలసంఖ్యలో వచ్చారు. శివరాత్రి జాగారాలతో ఆలయ ప్రాంగణమంతా భక్తుల శివనామస్మరణలతో మార్మోగింది. ఈ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏసీపీ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అలాగే బచ్చన్నపేట ప్రభుత్వ ఆస్పత్రినుంచి డాక్టర్ సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏరఅ్పటుచేశారు. సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, ఆలయ ఈవో వంశీలు భక్తుల సౌకర్యార్థం తగిన వాలంటీర్ల సహాయంతో బారికేడ్లు ఏర్పాటు, మంచినీరు తదితర సౌకర్యాలు అందచేశారు. మహోత్సవంలో సీఐ నాగబాబు, ఎస్ఐలు నవీననకుమార్, సృజన్‌కుమార్, పోలీసు సిబ్బంది పర్యవేక్షణ కాగా, ఆలయ సిబ్బంది చల్లా రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, అర్చకుల బృందం, ప్రధాన అర్చకులు ఓం నమఃశ్శివాయ, మహాశివుడు, సంగమేశ్వర్, సదాశివ పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కేసీఆర్ కృషి

**-ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి**

**బచ్చన్నపేట, ఫిబ్రవరి18ప్రభాతవార్త :**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఆలయాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే ముతినతరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొడ్వటూరు సిద్దేశ్వరాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణలోని ఆలయాలు ఆదరణకు నోచుకోలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాతనే ఆలయాలకు మహర్దశ వచ్చిందన్నారు. రాష్ట్రంలోని ఒక్కొక్క ఆలయానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆలయ రూపురేఖలు మార్చేవిధగా అభివృద్ధి చేపట్టడం జరుగుతుందన్నారు. కొడ్వటూరు సిద్దులగుట్టను మరింత అభివృద్ధి చేయడంకోసం సీఎం కేసీఆరన దృష్టికి తీసుకవెళ్లి ఆలయ రూపురేఖలు మార్చేలా గుట్టపైకి వాహనాలు పోయేలా సీసీరోడ్డు వసతి ఏర్పాటు చేయడం, గుట్టపైన పెద్ద ఎత్తున బోలా శంకరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆలయ అభివృద్ధికి కావాల్సిన అన్నివసతులు కలిపించేలా



కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లారైతుబంధు సమితి అధ్యక్షులు రమణారెడినడ, జడ్పీవైస్‌చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి అంజయ్య, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, మండలపార్టీ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్యగౌడ్ పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి కళ్యాణం



**చిల్పూర్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
చిల్పూర్‌లోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి కళ్యాణం శనివారం రోజున అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి కళ్యాణం తిలకించేందుకు గాను భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణం అనంతరం బెంగుళూరుకు చెందిన గొడుగుటూరి వెంకటాద్రి-విజయలక్ష్మి దంపతుల కుమార్తె సంజన, కుమారుడు సందీప్‌లు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సభ్యులు, ఆలయ ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు ఎస్.రంగాచార్యులు, ఎస్.కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో శివాలయాలు



**జనగామ టౌన్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి. శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రాతఃకాల సమయం నుంచి శివాలయాలలోని శివలింగాలకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తు భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. అమ్మబావి ప్రాంతంలోని ఆంజనేయసహిత శివాలయంలో ఆలయ అర్చకులు పవన్‌శర్మ ఆధ్వర్యంలో శివలింగానికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే పోలీస్‌స్టేషన్ ప్రాంతంలోని శివాలయంలో భక్తులు అధికసంఖ్యలో హాజరుకాగా, ఆలయ అర్చకులు నటరాజశర్మ ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే చీటకోడూరులోని రామలింగేశ్వం స్వామిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు



**జఫర్‌గడ్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని గ్రామాల్లో గల ఆలయాల్లో భక్తులు తాకిడితో శివనామస్మరణాలతో మార్మోగాయి. మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామంలో గల రాజరాజేశ్వఇ ఆలయంలో కూనూరు గ్రామంలోగల శివాలయంలో, తిమ్మంపేటలోని మల్లికార్జునస్వామి ఆలయంలో, తిడుగులోని భవానిశంకరన ఆలయంలో స్పటికలింగం వద్ద భక్తులు అధికసంఖ్యలో పూజలుచేశారు. మండలకేంద్రంలోని పురాతన శివాలయంలో భక్తులు అధికసంఖ్యలో హాజరై శివునికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణాన్ని వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా ఘనంగా జరిపారు.




## వేసవి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం..




**బచ్చన్నపేట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
చలివేంద్రాలు బాటసారుల వేసవి దాహార్తిని తీరుస్తాయని అచల యోగ ఫౌండేషన్ అధ్యక్షులు మహాయోగి బ్రహ్మానంద శ్రీధర్‌స్వామి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రం వివిధ గ్రామాల నుంచి పలు పనులపై వచ్చే ప్రయాణీకులకు చల్లటి నీటితో దాహార్తిని తీరుస్తుందని చలివేంద్రం ఎంతో దోహదపడుతాయన్నారు. అనంతరం అచల యోగ ఫౌండేషన్‌లో మహాశివరాత్రిని పురస్కరించుకుని భక్తికీర్తనలు భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత 3వ అధ్యాయం కర్మయోగంపై ఈనెల 7వ తేదీన ప్రారంభమైన శిక్షన తరగతులు 17వ తేదీన ముగుస్తాయన్నారు. అచలయోగ ఫౌండేషన్ యందు గురుపూజ మహోత్సవం, జాగరణ కార్యక్రమాలు జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం లాగే వివిధ ప్రాంతాల గురుభక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ గురుభక్తిని చాటుకున్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**కొడకండ్ల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయంలో హరహర మహాదేవ శంభోశంకర, ఓం నమఃశ్శివాయ అంటూ స్వామివారిని స్మరించుకుంటూ భక్తులు దర్శనం చేసుకున్నారు. ఓంకారం, శివనామస్మరణంతో ఆలయం మారుమోగింది. భక్తులు వివిధ గ్రామాల నుంచి అధికసంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి గుడికి మైక్‌సెట్ విరాళం

**జఫర్‌గడ్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామం లోని ఆంజనేయస్వామి గుడికి సుగుణమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త వెంకటయ్య



వారి కుమారులు సాంబరాజు సంపత్ మైక్‌సెట్‌ను విరాళంగా అందచేసినట్లు గ్రామసర్పంచ్ తాటికాయల అశోక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయస్వామి గుడికి రూ.15వేల విలువగల మైక్‌సెట్‌ను విరాళంగా అందచేసినందున గ్రామప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నాగయ్యరాజు, సంజీవ సాయిలు, యాకయ్య, సంతోష్‌కుమార్, మల్లేశ్, మనోహర్‌రెడ్డి, సోమయ్య, నాగయ్య, రాజశేఖర్, గ్రామప్రజలు పాల్గొన్నారు.




# పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా..

## -మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

*మల్హర్‌రావు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

పురాతన ఆలయాలైన నైనగుళ్ల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని పివినగర్ సమీపంలో ఉన్న పురాతనమైన మానేరు సమీపంలో ఉన్న నైనగుళ్ల మహా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సావానికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బబు హజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు



మాట్లాడుతూ..మహ రామలింగేశ్వర స్వామి దివ్య ఆశీష్షులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, నాయకులు చిగురు సదయ్య, లింగయ్య, కొయ్యూర్ ఉపసర్పంచ్ మమత, శనిగల శ్రావణ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే లక్ష్యం...

## -బిఆర్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి

*మల్హర్‌రావు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



మంథని నియోజకవర్గంలోని నిరుపేద ప్రజలకు సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి అన్నారు. మహశివరాత్రి ఉత్సవాల్లో బాగంగా శనివారం మండలంలోని పివినగర్ సమీపంలో ఉన్న పురాతనమైన కాకతీయ ఆలయాలైన నైనగుళ్లను సందర్శించారు. ఆలయ కమిటీ ఆయనకు సన్నాయి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు సిఎన్నార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రామలింగేశ్వర స్వామి కృపతో భవిష్యత్తులో మంథని నియోజకవర్గ ప్రాంత ప్రజలకు సేవలందించడమే తమ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో వారి వెంట బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నైనగుళ్లను దర్శించుకున్న పుట్ట మధు

*మల్హర్‌రావు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



మహశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల మానేరు సమీపంలో ఉన్న పురాతన ఆలయాలైన నైనగుళ్ల శ్రీ మహ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సావానికి బిఆర్‌ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..నైనగుళ్ల మహ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, మండల నాయకులు ఎండి తాజోద్దిన్, కో-ఆప్షన్ సభ్యుడు ఆయూబ్ ఖాన్, కుంభం సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీధర్‌బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు

*మహముత్తారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



మహముత్తారం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గ్రామశాఖ అధ్యక్షుడు వార్డు సభ్యుడు బెల్లంకొండ సమ్మయ్యతో పాటు కార్యకర్తలు ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. త్రపి ఒక్కరూ కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో అధికారంలోకి తీసుకు రావాలని ఆయన కోరారు. వారివెంట సమ్మయ్య, చింతల రామయ్య, దామోదర్, పల్లవేణి, గుంటి రాజేందర్, కోడి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ఏఎమ్మార్ ధ్యేయం

*మల్హార్‌రావు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



కార్మికుల సంక్షేమమే ఏఎమ్మార్ కంపెనీ లక్ష్యం అని కంపెనీ సిఎండి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మహశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రమైన తాడిచర్లలోని కాపురం ఓసిపి బ్లాక్-1లో గల శ్రీ నందీశ్వర, కనకదుర్గా దేవి, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, దత్తాత్రేయ, సాయినాథ, ఆంజనేయ స్వామి నవగ్రహ ఆలయాల్లో కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా సిఎండి మహేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గోమాతకు పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఎమ్మార్ వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనీయర్ జనరలన మేనేజర్ చంద్రమౌళి, మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, హెచ్ఆర్ డిజిఎం రవి కుమార్, పిఆర్ఓ మల్లేష్, ఏఎమ్మార్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు సిఎన్నార్ పరామర్శ

*కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



మండలంలోని ధన్వాడ గ్రామంలో గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న మాదాసు రామయ్య ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారి సమస్యకి సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన నిమ్మల లక్ష్మీ ఇటీవల పాము కాటుతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతని వ్యక్తం చేశారు. వారివెంట బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మలేరియాపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చెరువు ముందు సింగారం గ్రామంలో మలేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల గ్రామంలో మలేరియా ఫాజిటీవ్ కేసు నమోదు కావడంతో వారికి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ప్రజల రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేసినట్లు, దోమల ముందు పిచికారి చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగ్యానాయక్, అరుణ్‌బాబు, రాంప్రసాద్, పగిడమ్మ, సమ్మక్క, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఘన సన్మానం

*కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును శనివారం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అసెంబ్లీలో మున్నూరుకాపు కులస్థుల అభివృద్ధికై ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు గళం వినిపించినందుకు వారిని సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం కాటారం మండల అధ్యక్షుడు తోట కోటేశ్వర్, మాజీ మండల అధ్యక్షులు కొట్టె శ్రీశైలం, నాయకులు కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్, కొట్టె జనార్ధన్, చీమల రాజు, కొట్టె రవిశంకర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, పలిమెల జడ్పీటీసీ కురుసం బుచ్చక్క, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంసీ క్వార్టర్ల పార్కింగ్ నిర్మాణంకు రూ.1.47 కోట్ల నిధులు

## -టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఎంసీ క్వార్టర్ల పార్కింగ్ షెడ్ నిర్మాణం కొరకు రూ.1.47 కోట్లు నిధులు సింగరేణి సంస్థ యాజమాన్యం మంజూరు చేయడం పట్ల టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన శనివారం స్థానిక జయశంకర్‌సార్ భవన్ టీబీజీకేఎస్ కార్యాలయంలో బ్రాంచి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తమ యూనియన్ విజ్ఞప్తి మేరకు యాజమాన్యం నిధులు మంజూరు విడుదల చేసిందన్నారు. త్వరలోనే ఎంసీ బ్లాక్‌లకు పార్కింగ్ సౌకర్యం కొరకు నిర్మాణం పనులు జరగనున్నాయన్నారు. యాజమాన్యం నిధులు విడుదల చేయడం అభినందనీయమని, ప్రత్యేంగా సింగరేణి డైరెక్టర్‌లకు, ఏరియా జీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రయ్య, కాపా శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరంలో పోటెత్తిన భక్తజనం

## -కమనీయంగా శుభానంద

## దేవి-ముక్తీశ్వరుల కళ్యాణం

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



'హరహర మహదేవ..శంభోశంకర'..అంటూ బుధవారం ప్రతిధ్వనించింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ముక్కంటి దర్శనానికి తెలంగాణ నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయానికి భక్తులతో పోటెత్తారు. జగాలను ఏలే జంగమదేవుడు, త్రినేత్రుడు, లింగాకార రూపుడైన శివునికి ఉదయం నుండే ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. ఏనోటా విన్న ఓం నమ:శివాయ, హరహర మహదేవ శంభో శంకర అంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. త్రివేణి సంగమ గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం సైకత లింగాల వద్ద పూజలు నిర్వహించారు. గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా భక్తులు అభిషేకాలతో భక్తవశంకరుడిని ప్రసన్నం చేసుకున్నారు. పరమేశ్వరుడిని ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యులు ఇతరులు దర్శించుకున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దేదీప్యమానంగా జరిగాయి. కాళేశ్వర క్షేత్రం అంతా శివనామస్మరణతో పరవశించింది. అదేవిధంగా మల్హర్‌రావు మండలంలోని మానేరు సమీపంలో గల శ్రీ మహా రామలింగేశ్వర స్వామి సైనగుళ్లలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. కాకతీయుల కటట్టం కోటగుళ్ల గణపేశ్వరాలయంలో ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కార్యక్రమాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శనిత్రయోదశి సందర్భంగా నవగ్రహాల వద్ద సామూహికలు శనిపూజలు నిర్వహించడంతో భక్తులు బారులు తీరారు. 114సంవత్సరాల అనంతరం శివరాత్రి నాడే శనిత్రయోదశి రావడంతో శనిపూజ చేయించుకునే భక్తులు విపరీతంగా రావడంతో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆలయాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ప్రధాన ఆలయానికి కొత్త శోభ సంతరించుకుందని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. పుణ్యస్నానాలు ఆచరించడానికి గోదావరికి వెళ్లే దారి మొత్తం భక్తుల వాహనాలతో నిండిపోవడంతో పలువురు భక్తులు ఇబ్బందులు పడ్డారు.కళ్యాణం కోసం వేదపండితుల నడుమ మంగళవాయిద్యాలతో స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపిపి రాణిబాయి, కాళేశ్వరం ఎంపిటీసీ రేవెల్లి మమత, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంతలు తీసుకువచ్చారు. శుభానంద దేవి-ముక్తీశ్వరుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అర్చకులు వేదమంత్రోత్సవాల నడుమ కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు తరలి వచ్చి పరవశించి పోయారు. పొద్దంతా ఉపవాసాలతో ఉండి స్వామి వారి సన్నిధిలో జాగరణ చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలను వారికోసం ఆలయ ప్రాంగణం వద్ద చేపట్టారు. జాగరణ చేసే భక్తులు నిద్రాహారలతో స్వామివారిని జపించారు. కాళేశ్వరానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ ఎస్.మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేశారు. పోలీసు యంత్రాంగం ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా గట్టి భద్రత చర్యలను చేపట్టారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



పల్లెల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో రూ.1.30 కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డితో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ పాలనలో పల్లెలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని, అన్ని సదుపాయాలు, హంగులతో కొత్త శోభను సంతరించుకుంటున్నాయని అన్నారు. గతంలో కోటి రూపాయల వ్యయంతో పనులు చేపట్టగా మరో 1.30 కోట్లతో పనులు చేపట్టడం సంతోషదాయకమన్నారు. గొర్లవీడు ప్రాంత రైతులకు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం నేరేడుపల్లి వద్ద మోరంచవాగు బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామంలోని మున్నూరుకాపు సంఘం వారు భవనం కావాలని కోరగా స్పందించిన ఎంఎల్ఏ నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని శ్రీ గంగాధరేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటికంటి శంకర్, ఉపసర్పంచ్ ఎండి మైనోద్దీన్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, ఎంపిపి మందల లావణ్య, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేష్‌నాయక్, నాయకులు మందల సాగర్‌రెడ్డి, బొనగాని రమేష్, గాజుల రవిందర్, పినిగాని నర్సయ్య, పింగిలి రవిందర్‌రెడ్డి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హర హర శంకర...శంభో శంకర.......

## సహస్ర లింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

## శివనామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

భూపాలపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

హర హర శంకర...శంభో శంకర భక్తుల శివనామస్మరణతో పట్టణంలోని ఆలయాలు మారు మ్రోగాయి. మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి, సహస్ర లింగేశ్వరస్వామి ఆలయం, గీతామందిరం, కోదండరామాలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. పలు ఆలయాల్లో శనివారం రాత్రి శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పట్టణంలోని సహస్రలింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు కొదురుపాక కృష్ణమాచార్యులు, శివల ఆద్వర్యంలో, అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు డింగరి లక్ష్మీనరసింహాచార్యులు, మురళీకృష్ణ, రాధాక్రిష్ణల ఆద్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అత్యంత రమనీయంగా నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు, తీర్ద ప్రసాదాలను అందజేశారు. నాచారం గ్రామంలోని శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయంలో శనివారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నాయకులు మీనం రాజేందర్, బీబీ చారి, ముంజాల రవిందర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# కేటికే 1వ గనిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డైరెక్టర్

కోల్‌బెల్ట్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిని శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆకస్మికంగా తనిఖీలో భాగంగా గనిలోని పని స్థలాలను పరిశీలించారు. ఆయన వెంట భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, గని మేనేజర్ వెంకట్రావు, సేఫ్టీ ఆఫీసర్ పాండే పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

# మెరుగైన అలవెన్స్‌ల సాధనకు పోరాటాలు

## సింగరేణిలో రాజకీయ ప్రమేయాలకు వ్యతిరేకంగా ఉద్యమం

## మూడు రోజులు పాటు ఆందోళన కార్యక్రమాలు

## గనుల వద్ద బిఎంఎస్ ప్రచారం

భూపాలపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



దేశంలోని బొగ్గు గని కార్మికులకు మెరుగైన అలవెన్స్‌ల సాధన, సింగరేణిలో పెరుగుతున్న రాజకీయ జోక్యంకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా మూడు రోజుల పాటు ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలోని పలు గనుల వద్ద బిఎంఎస్ చేపడుతున్న ఆందోళన కార్యక్రమాలను శనివారం సింగరేణి కార్మికులకు వివరించారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ 11వ వేజ్‌బోర్డు సమావేశంను సత్వరమే నిర్వహించాలని బిఎంఎస్ ఆద్వర్యంలో దేశవ్యాప్తంగా మూడు రోజుల పాటు ఆందోళన, నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈనెల 19 నుండి 21 వరకు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. కార్మికులలో పెరుగుతున్న ఆగ్రహం కారణంగా 11వ వేతన ఒప్పందంను పూర్తి చేయాలని ఆందోళనకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. ఈనెల 21న సింగరేణి వ్యాప్తంగా జీఎం కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమను చేపట్టామన్నారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి క్వార్టర్స్‌ను రాజకీయ జోక్యంతో ఇతరులకు కేటాయించరాదని, తాత్కాలిక వసతి కోసం బ్యారక్స్‌లో నివసిస్తున్న కార్మికులకు ఇంటి అద్దె చెల్లించాలని, భూపాలపల్లి ఏరియాలో అకారణంగా డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని, కేటికె 8వ గనిలో జరిగిన ప్రమాదంకు బాధ్యత వహించి డిస్మిస్ చేసిన మైనింగ్ స్టాఫ్‌కు తిరిగి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని గనులలో ప్రైవేట్ సంస్థలతో బొగ్గు వెలికితీత పనులను నిలిపివేసి శాశ్వత కార్మికులతో ఉత్పత్తి చేయాలని, భూగర్భంలో పనిచేస్తున్న కార్మికులకు పనిస్థలాలలో మెరుగైన వసతులు, పనిముట్లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజేందర్, రఘుపతిరెడ్డి, పని రమేష్ పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు

### -కోనేటి స్నానాలు.. అభిషేకాలు

*మరిపెడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని ఆయా గ్రామాలలో శివాలయాలు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయాయి. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామశివారులో శ్రీఅగస్త్యేశ్వర ఆలయంలో భక్తులు తెల్లవారుజామున కోనేటి స్నానాలు ఆచరించి అభిషేకాలు నిర్వహించుకున్నారు. మహబూ బాబాద్, ఖమ్మం,వరంగల్,సూర్యాపేట జిల్లాల సరిహద్దులో ఈ ఆలయం ఉండడంతో భక్తులు అధిక



సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి ప్రసాద్‌శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నియమ నిష్టలతో, ఉపవాస జాగారాలతో భక్తులకు ముక్తిని ప్రసాదించే భాగ్యం కలుగుతుందని వారి ప్రగాఢవిశ్వాసం. భాద్రపద మాసంలో ఆకాశమార్గాన దివ్యమైన ప్రకాశవంతంగా దర్శనమిచ్చే జ్యోతి స్వరూపుడు అఘస్థేశ్వర స్వామి అని వేద పండితులు తెలుపుతుంటారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు. శని,ఆది,సోమ మూడు రోజుల పాటు నిర్వహించే జాతరకు ఆలయ నిర్వాహకులు వివిధ జిల్లాల నుండి వచ్చే భక్తుల కొరకు పులిహోర, త్రాగునీరు, హెల్త్‌క్యాంపులను ఏర్పాటు చేశారు. గుట్టచుట్టూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్‌సిబ్బంది ఉన్నారు.

## శంభో.. శివశంభో..

### -శివనామస్మరణతో మారుమోగిన కురవి

### -స్వామివారిని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు,భక్తులు



*కురవి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ భద్రకాళిసమేతవీరభద్రస్వామి ఆలయంతోపాటు మండలంలోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివరాత్రి సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని



దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శంభో.. శివశంభో..., ఓం నమశివాయ నామస్మరణతో ఆలయ ప్రాంగాణమంతా మారుమోగింది. ఆలయంలో అర్చకులు గణపతిపూజ, రుద్రాభిషేకం, దూపదీప నైవేద్యం అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారి,అమ్మవారి ఉత్సవమూర్తులను గ్రామంలోని పురవీదుల గుండా భక్తుల కోలాటాల మధ్య ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి ఊరేగింపుగా కళ్యాణమండపానికి తీసుకెళ్లారు.

**-స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు...**

మహాశివరాత్రి సందర్భంగా భద్రకాళిసమేత వీరభద్రున్ని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్, ఎంపి మాలోతు కవిత, రాష్ట్ర శ్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్, జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పి శరత్‌చంద్రపవార్, కాంగ్రెస్‌నియోజకవర్గ నాయకులు జాటోతు రాంచంద్రునాయక్, మాలోతు నెహ్రూనాయక్,కురవి సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్,పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,తహశీల్దారు ఇమ్మనుయెల్, ఎంపిడివో సరస్వతి, అన్ని పార్టీల నాయకులు దర్శించుకొన్నారు.

-జాతరలో.. సాయిసేవాట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు పంపిణీ చేశారు. ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యసేవలు అందించారు.

## అన్నదాన కార్యక్రమానికి విరాళం

*మహబూబాబాద్,నెహ్రూసెంటర్, ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ మున్సిపాలిటి కేంద్రంలోని వెంకటేశ్వర బజార్‌లో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిపే అన్నదాన కార్యక్రమానికి కందగట్ల విజయకుమార్ సరస్వతి దంపతులు శనివారం కౌన్సిలర్ గద్దెరవికి ఒకలక్ష నూట పదకొండు రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గద్దెరవి మాట్లాడుతూ.. ఎంతో గొప్ప మనసుతో అన్నదాన కార్యక్రమానికి విజయ్‌కుమార్ దపంతులు విరాళంగా ఇచ్చారని వారి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని వారికి భగవంతుని ఆశీస్సులు ఎప్పుడు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.





## బాలపేటలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపిపి

*తల్లాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

తల్లాడ మండల ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు బాలపేట గ్రామంలో శనివారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్డీఎఫ్ నిధుల నుండి పక్కా రోడ్ల నిర్మాణం కొరకు ఆర్‌అండ్‌బి రోడ్ నుండి తాటి వెంకటేశ్వరరావు ఇంటి వరకు 122 మీటర్ల దూరంలో సుమారు ఐదు లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు కొరకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోసూరి వెంకట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డా చిన్న శ్రీనివాసరావు, గ్రామశాఖ అధ్యక్షులు గజ్జెల మోహన్‌రావు, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు పులి కృష్ణయ్య, మండల సభ్యులు శ్రీనివాసరావు మాజీ వార్డు మెంబర్ గొడ్ల వెంకటేశ్వర్లు, నంద్యాల పుల్లయ్య, చిట్టెం నరసింహారావు, వెంకటేశ్వర్లు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## తపాలశాఖ మహాసమ్మేళనం



*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*

తపాలాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20నుండి 24వరకు పొదుపుఖాతాల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తపాలాశాఖ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎల్.సైదానాయక్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని తపాలశాఖ కార్యాయలంలో పొదుపుకు సంబందించిన పత్రాలను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. పొదుపుఖాతాల సమ్మేళనంలో మహబూబాబాద్ సబ్‌డివిజన్ పరిధిలో 5వేల పొదుపుఖాతాలు తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. పోస్టల్‌బ్యాంకు ఖాతా ద్వారా ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, మోబైల్ బ్యాంకింగ్ సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్ర రాంచందర్, తపాలాశాఖ అధికారులు కోట సుధాకర్, బట్వాడ సిబ్బంది ఉన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

*మరిపెడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రంలో టియుఎఫ్‌డిసి నిధులతో నిర్మిస్తున్న అంతర్గత సిసిరోడ్లను నాణ్యతతో నిర్మించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. శనివారం 5వ వార్డులో నిర్మిస్తున్న అంతర్గత సీసీ రోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో మున్సిపాలిటీలో సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువలు, సెంట్రల్‌లైటింగ్ పనులు చేయడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు నారెడ్డి సుదర్శన్‌రెడ్డి,నాయకులు వెంకన్న,వస్రాం, పిహెచ్‌సి వైద్యాధికారి రవి, చందు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి అభివృద్ధికి కృషిచేస్తాం



*డోర్నకల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*

గత మున్సిపల్ ఎన్నికల్లో మాపై నమ్మకంతో ప్రజలు గెలిపించడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా దశలవారిగా మున్సిపాలిటి పరిధిలో అభివృద్ధి పనులు చేస్తామని చైర్మన్ వాంకుడోతు వీరన్న అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో వార్డు కౌన్సిలర్ కాల మౌనికజైన్‌తో కలసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ముఖ్యమంత్రి మున్సిపాలిటీకి ప్రకటించిన నిధులతో సైడ్‌కాలువలు, ఇతర అభివృద్ధి పనులను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.



# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి

-తొర్రూరు డివిజనల్ అధికారి ఎల్.రమేష్

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని తొర్రూరు డివిజనల్ అధికారి ఎల్.రమేష్ అన్నారు. శనివారం ఎర్రబెల్లిట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు జన్మదినం సందర్భంగా డాక్టర్ నాగమణి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా బిందు శ్రీనివాస్, నాగవాణి, దామెర సురేష్, కందగట్ల సులోచనల సహ కారంతో అంగన్‌వాడీ సెంటం ్లకు 15బరువుతూచే యంత్రా లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పచ్చ సోమ య్య, గౌసియా, సునిత, విమల, అంగన్వాడి నిర్వాహకులు పాల్గొన్నారు.

-క్యాంపు కార్యాలయంలో..

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు జన్మదిన వేడుకలను క్యాంపు కార్యాల యంలో ఎంపిసి చైర్మన్ శాంత సీతారాములు ఆధ్వర్యంలో జరుపు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్‌గా ఉషాద యాకర్‌రావు పేదలకు అనేక సేవా కార్యక్రమాలు



చేస్తూ మంత్రికి చేదోడువాదోడుగా నిలుస్తుం దన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎల్లవేళల అందు బాటులో ఉంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోఆర్డినేటర్ పంజా కల్పన, ఎస్‌కె రేష్మ, యశోద, సట్ల నాగలక్ష్మి, బానోత్ యాకమ్మ, వల్లపు గోపమ్మ, దొంగరి రేవతి, తూర్పాటి సంగీత, కుర్ర కవిత, గుండాల యాకాంత, పుల్లమ్మ, అమల, శ్రీదేవి, లలిత, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామగిరిలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

నెల్లికుదురు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినం సంద ర్భంగా మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రామ లింగే శ్వరస్వామి అసోసియేషన్ ఆధ్వ ర్యంలో వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సుమా రుగా 2000మందికి పైగా భక్తులు పాల్గొన్నారు వారికి మహా అన్న వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భీమకర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట్‌రెడ్డి, కోశాధికారి సామల నర్సయ్య, కార్యదర్శి పైండ్ల శ్రీనివాస్, సభ్యులు కోరుకొప్పుల జనార్ధన్, నరేష్, కుమార్,ప్రభాకర్, చిన్న, శ్రీను, మల్లయ్య, రామస్వామి,శ్రీనివాస్,కళాధర్‌రాజు,ఉపేందర్,ఉ ప్పలయ్య, చిన్నాల రాములు, విష్ణు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# శివ.. శివా.

## కొనేదెలా.. తినేదెలా..?

- చుక్కల్లో పండ్ల ధరలు
- శివరాత్రి నేపథ్యంలో భారీగా ధరల పెరుగుదల
- లబోదిబోమంటున్న భక్తులు

పరకాల- ప్రభాతవార్త

పండ్ల ధరలకు రెక్కలు వచ్చాయి. మొన్నటి వరకు సామాన్యులకు అందుబాటులో ఉన్న ధర ఒక్కసారిగా మూడు రెట్లు పెరిగిపోయాయి. సామాన్యులు కొనలేని పరిస్థితులు నెలకొన్నాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ఉపవాసం ఉండటం ఆనవాయితీగా వస్తోంది. ఉపవాస దీక్షను కేవలం పండ్లతో మాత్రమే వదలాల్సి ఉంటి. దీంతో పండ్ల ధరలు ఆకాశాన్నంటాయి. దీంతో ఎక్కువ పండ్లు కొనుగోలు చేసే భక్తులు చూసి కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వందలాది రూపాయలు పెట్టి పండ్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఉపవాసం వదిలేందుకు కావాల్సిన పండ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. రెండు మూడు రోజులకు ముందు ఉన్న ధర కంటే రెండు నుంచి



మూడింతల ధరలను పెంచి అమ్మకం సాగిస్తుండడంతో భక్తులు లబోదిబోమంటున్నారు. శివరాత్రికి రెండు రోజుల ముందు అంటే బుధవారం నుండి పండ్ల ధరలకు ఉన్న వ్యత్యాసం 200 శాతం ఎక్కువగా ఉండడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. అయితే పండుగ వస్తే చాలు పండ్ల వ్యాపారులు మరింత జోరు పెంచుతారు. అందుకు శివరాత్రి పండగ వస్తే ఎలాంటి వారైనా సరే పండ్లతో ఉపవాస దీక్షను పండ్లతోనే ముగిస్తారు. ఈ రోజు ప్రతి వ్యక్తి పండ్లను కొనుగోలు చేయడం ఖాయం. ఈ సందర్భంగా పర్వదినాన్ని రెండు రోజుల ముందు నుంచే పెద్ద ఎత్తున పండ్లు వచ్చాయి. అయితే రిటేల్ మార్కెట్‌లో పండ్ల ధరలకు వ్యత్యాసం భారీగా ఉండడంతో కొనుగోలుదారులు వాపోతున్నారు.

# ఆశ్రమం ఏర్పాటుకు సహకరించాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపా లపల్లి జిల్లా కాళే శ్వరంలో అఘోర కినా రాం బాబా ఆశ్రమం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరు తూ శనివారం భూ పాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకట రమణా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. త్రివేణి సంగమం అయిన కాళే శ్వరంలో ఆశ్రమం నిర్మాణం కోసం రెండు ఎకరాల స్థలాను కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని కట్ల పూర్ణచందర్, పానుగంటి శ్రీనివాస్, గెద్దెడ రాము, దూడ సుధాకర్, బట్టు సంపత్, దేవరకొండ ముత్తు తదితరులు కోరారు.

# రాంపూర్ ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

భూపాలపల్లి మం డలం రాంపూర్ ఎంఆర్ పిఎస్ గ్రామ కమిటీని ఎన్ను కున్నట్లు మండల కన్వీనర్ కాల్వ రాజేందర్ తెలిపారు. మాదిగ రిజ ర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ కమిటీని



ఎన్ను కున్నట్లు ప్రకటిం చారు. అధ్యక్షులుగా నీలాల లక్ష్మయ్య, ఉపా ధ్యక్షులుగా నీలాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా నీలాల సారయ్య, కార్యదర్శిగా కాసిపాక పోచయ్య, ప్రచార కార్యదర్శిగా నీలాల నరసయ్య ఎన్నికయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## వేల్పుకొండ వెంకటేష్‌కు డాక్టరేట్

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



ఉస్మానియ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో తెలంగాణ రాష్ట్ర నిర్మాణ ఉద్యమం -కరపత్ర సాహిత్యం అనే అంశం పైన వేల్పుకొండ వెంకటేశ్ చేసిన పరిశోధనకు డాక్టరేట్ అందుకున్నారు. శనివారం ఆచార్య సూర్యధంజయ్ ఆధ్వర్యంలో అధికారులు పిహెచ్‌డి పట్టాను అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. తన కరపత్ర సాహిత్యం ప్రపంచ చరిత్రలో ప్రత్యేకస్థానాన్ని సాధించుకుందని, వివిధ ఉద్యమాల ప్రచారానికి కరపత్రమే ఆధారమైందని అన్నారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన కరపత్రసాహిత్యంమీద ఇప్పటివరకు ఒక్క పరిశోధన కూడా జరుగలేదని, ఆరు సంవత్సరాల పాటు శ్రమించి కరపత్ర సాహిత్యాన్ని సేకరించి పూర్తిచేయడం జరిగిందన్నారు. అందుకుగాను డాక్టోరేట్ రావడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని తన విజయానికి ఇది మొదటి మెట్టులాగా భావిస్తున్నట్లు తెలిపారు.

## స్వామిపై పిడియాక్టు నమోదు

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



తొర్రూరు మండలంలోని కొమ్మనపల్లి తండాకు చెందిన గుగులోతు అనిల్ వయస్సు 23సంవత్సరాలు వ్యక్తిపై పిడియాక్టు నమోదు చేసినట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనెస్పెక్టర్ వరద శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ అంజన్‌రావు, అసిస్టెంట్ కమీషనర్ నాగేందర్‌ల ఆదే శాలతో గుడుంబా నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుగులోతు అనిల్‌ను చర్లపల్లి జైల్‌కు తరలించినట్లు తెలిపారు.

## సిఐటియు పాదయాత్రను జయప్రదం చేయండి

నెల్లికుదురు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:




ఈనెల 20న జిల్లాలోని కురవి నుండి జిల్లాస్థాయి జీపి వర్కర్స్ పాదయాత్రను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ ఇస్రంపెల్లి సైదులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఐటియు రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్ర తెలంగాణ జిల్లాల్లో కూడా పాదయాత్రను నిర్వహించాలనే పిలుపులో భాగంగా జిల్లాయాత్రను చేపట్టామన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలు అంశాలను ఈ యాత్ర ద్వారా పరిష్కారానికి దోహదంకానున్నాయని అన్నారు. సిఐటియు సంఘాల వారిగా నాయకులు, కార్మికులు పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.




# భక్తులతో కిటకిటలాడిన శివాలయం

### మతాలకతీతంగా పూజలు
### శివపార్వతులను దర్శించుకున్న ప్రముఖులు



గూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గూడూరులోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పెద్దెత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల దర్శనం కోసం క్యూ కట్టారు. ఆలయం ప్రవేశం తర్వాత తొలుత ఏకశిలపై విగ్రహాల రూపంలో ఉన్న శివపార్వతులను దర్శించుకొని ఆ పక్కనే ఉన్న మరో గర్భగుడిలోని శివలింగానికి ఆలయ అర్చకుడి వేదమంత్రాల మధ్య క్షీరాభిషేకాలు నిర్వహించారు. మహాశివ రాత్రి సందర్భంగా మూడు రోజులుగా శివాలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో ప్రతినిత్యం హోమాలు, అభిషేకాలు జరిగాయి. ఇదే క్రమంలో శనివారం ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలు మొదలు కాగా దైవ దర్శనం కోసం భక్తులు బారులు కట్టారు. ఆలయ యాగశాలలో గణపతి, రుద్రహోమాలు మధ్యాహ్నం వరకు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం లో ఉన్న దేవతామూర్తులన్నింటి దగ్గర భక్తులు పూజలు చేసారు. గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎస్ఐ సతీష్‌గౌడ్, బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుసేన్‌నాయక్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిటిసి రాధికలతో పాటు పలువురు ఆలయాన్ని సందర్శించి దేవతలను దర్శించుకున్న వారిలో ఉన్నారు. భక్తులు దైవదర్శనం కొరకు ఇబ్బంది పడకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు



చేసారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో తీర్థప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయంలో దేవతలను దర్శించుకొని శివలింగానికి అభిషేకం చేసిన కాసింను ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి పరమశివుని మహా ప్రసాదాలు అందజేసారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటి ఛైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డి, అధ్యక్షుడు బీరం శ్రీపాల్‌రెడ్డి, కార్యదర్శి పెసరి శివ, ప్రతినిధులు గాదె సాగర్, మండల మల్లేష్, కందికొండ శ్రీను, పానుగంటి శ్రీనివాస్, యుగంధర్, శివ, నవీన్, ప్రసాద్, విజయ్, శివ, యుగంధర్, మునేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో గంగమ్మతల్లి జాతర



గంగారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గంగారంలోని గంగమ్మతల్లి గుడిలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. గంగమ్మ గుడి ఉన్న గుట్ట ప్రాంతానికి అమ్మవారిని డప్పు చప్పుళ్ల, నృత్యాలు, శివసత్తుల పూనకాల మధ్యం ఊరేగింపుగా తరలించారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని పలు సౌకర్యాలు ఏర్పాటు చేసారు. తొలుత ఆలయంలో దేవతలకు పాలాభిషేకాలు, పూజలు నిర్వహించారు. శివ భక్తులు శనివారం రాత్రి జాగారాలు ఉండి పూజలు చేసారు. మొత్తానికి గంగమ్మ జాతర గ్రామంలో సందడి చేసింది. ఈ వేడుకల్లో పూజారులు, బెజ్జరి నర్సమ్మ, ముత్తయ్య, చింత రవి, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కమనీయం శివపార్వతుల కళ్యాణం..

### పరమశివుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే

గూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

గూడూరులోని సనాతన శివాలయంలో శనివారం రాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ వేదికపై భక్తజన సందోహం శివనామస్మరణ మధ్య కళ్యాణ వేడుక ఘనంగా కొనసాగింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ ఆలయంలో ఆదిదంపతుల కళ్యాణోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలో శనివారం ఈ కళ్యాణవేడుకకు సంబంధించి తొలుత ఆలయ ఛైర్మన్ రవీందర్‌రెడ్డి గృహంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఎదుర్కోళ్ల ఉత్సవం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఛైర్మన్ గృహం నుండి కళ్యాణానికి





తలంబ్రాల బియ్యం, మట్టెలు మంగళసూత్రం, పట్టు వస్త్రాలను తహసిల్దార్ అశోక్‌కుమార్‌తో కలిసి ఆలయానికి తరలించారు. ఆ తర్వాత పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని అర్చకులు వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. అనేకమంది భక్తులు ఈ కళ్యాణోత్సవ వేడుకలో పాల్గొని తిలకించి పులకించి పోయారు. కళ్యాణోత్సవం అనంతరం మిగిలిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా కొనసాగించారు.

**దర్శించుకున్న ఎమ్మెల్యే...**

మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం రాత్రి శివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విగ్రహాల రూపంలో ఉన్న శివపార్వతులను దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మరో గర్భగుడిలో ఉన్న శివలింగానికి అభిషేకాలు, అర్చనలు చేసారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటి ఛైర్మన్ రవీందర్‌రెడ్డితో పాటు కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

# శంభో శివ శంకర..

### -శ్రీ నీలకంఠేశ్వరుడి ఆలయంలో పోటెత్తిన భక్త జనం
### -అత్యంత భక్త శ్రద్దలతో పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18ః

మండలంలో మహాశివరాత్రి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయాలు పోటెత్తాయి. ఆలయాలకు భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు మహా శివుడిని దర్శించుకున్నారు. అత్యంత భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పురాతన శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయంలో, మణుగూరు ఏరియా పీవీ కాలనీ శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయం, కొండాయిగూడెంలోని శ్రీ మహా శైవ క్షేత్రంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున గోదావరికి తరలి వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించి అక్కడి నుండి శివాలయాలకు వెళ్లి మహా శివుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, శివలింగ పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద ఆలయ కమిటీల నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి అన్ని సౌకర్యాలు కల్పించారు. మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మణుగూరు డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో సీఐ ముత్యం రమేష్, ఎస్సైలు పురుషోత్తం సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. మణుగూరు వాసవీ, వనిత వైభవం క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయం వద్ద మజిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దానధర్మ ట్రస్ట్ నిర్వాహకురాలు గంటా రాధ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రభలతో మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయానికి ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయాల కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.



# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18ః

మణుగూరు మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ సమీపంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీవీ సుబ్బారెడ్డి, ఏఎం చారి, నిట్టా జీవరత్నం, శంకరాచారి, నర్సింహా చారి, కటాకూరి శ్రీనివాసరావు, గోసుల శ్రీను, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హరహర మహాదేవ.. శంభో.. శంకర..

★ శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు
★ భక్తులతో కిటకిటలాడిన వేయి స్థంబాల ఆలయం
★ ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఎర్రబెల్లి, చీఫ్ విప్ దాస్యం



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
మహాశివరాత్రి సందర్భంగా శనివారం హన్మకొండ నగరంలోని శివాలయాలు, ఆలయాలు ఉదయం నుండే భక్తులతో కిక్కిరిసాయి. భక్తుల కోలాహలం ఓ వైపు ఓమ్ నమ:శివాయ స్మరణతో ఆలయాల న్ని మర్మాగాయి. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఉన్నతాది .కారులు, ప్రజాప్రతినిధులు చారిత్రా త్మకమైన వేయి స్థంబాల ఆల యంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. శివభక్తులు ఉద యం నుండి పలు ఆలయాల్లో మొక్కులు సమర్పించ డానికి భారులు తీరారు. నగరం లోని ఆలయాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నగన సీపీ రంగనాథ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వెయ్యి స్థంబాల ఆలయంలో వివిఐపిల తాకిడితో క్యూలో నిల్చున్న సాధారణ భక్తులు కొంత ఇబ్బందికి లోనయ్యారు. నగరంలోని వెయ్యి స్థంబాల ఆలయంతో పాటు పద్మాక్షమ్మ ఆలయం, మిట్టుగుట్ట రామలింగేశ్వర ఆలయం, వరంగల్ లోని భద్రకాళి ఆలయం, నగరం లోని పలు వీదులలో ఉన్న శివాలయాలు భక్త జనంతో కిటకిటలాడాయి.



## రామప్ప రామలింగేశ్వరుడిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



**వెంకటాపూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలోని శ్రీ రామలింగేశ్వర స్వామిని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సతీసమేతంగా శనివారం దర్శించుకున్నారు. రామలింగేశ్వరుడి సన్నిధిలో ఆలయ పూజారులు కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట తహసీల్దార్ మంజుల, ఎంపీఓ మమత, దేవాదాయ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు ఉన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు

**మాజీ మంత్రివర్యులు**
**కొండా సురేఖ**
**మురళీధర్ రావు**



వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి **18:**
తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరికి మహాశివరాత్రి సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ ఆ మహాదేవుని ఆశిస్సులతో ప్రజలందరూ సు:ఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వచ్చే సంవత్సరం మహాశివ రాత్రి వరకు తెలంగాణ ప్రజల అభీష్టం నెరవేరాలని నియంత పాలన నుండి విముక్తి కలగాలని రాష్ట్ర ప్రజలందరూ ముక్త కంఠంతో నీలకంఠున్ని ప్రార్ధించాలని విజ్ఞప్తి చేశారు.

## శివనామ స్మరణతో మారుమోగిన సోమన్న ఆలయం

**- సోమన్నను దర్శించుకున్న మంత్రి**

**పాలకుర్తి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం శివనామ స్మరణతో మారుమోగింది. భక్తులు వివిధ గ్రామాల నుంచి జిల్లాల నుంచి తరలివచ్చి ఉదయం నుంచి మెట్ల ద్వారా క్యూలైన్ల ద్వారా ఘాట్‌రోడ్డు ద్వారా తరలివెళ్లి స్వామివారలను దర్శించుకున్నారు. భక్తులు ఓం నమఃశ్శివాయ అంటూ స్వామి వారిని స్మరించుకుంటూ దర్శనం చేసుకున్నారు. మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్క రించుకుని ప్రముఖ పుణ్య క్షేత్రం, స్వయంభు శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన సతీమణి ఉషాదయకర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి, జనగామ ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి దంపతులు, ఎంపీ కవిత మహాభిషేకం నిర్వహించారు. వారికి ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం వారికి వేదాశీర్వచన అందించారు. శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందచేశారు.



## ఘనంగా ఉషాదయాకర్‌రావు పుట్టినరోజు వేడుకలు

**-కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దయాకర్‌రావు**

**పాలకుర్తి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకలను మంత్రి క్యాంపు కార్యాలయంలో అత్యంత నిరాడంబరంగా జరిగాయి. ఈసందర్భంగా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో మంత్రి దయాకర్‌రావు కేక్ కట్‌చేసి కేక్‌ను ఉషాదయాకర్‌రావుకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**-కొడకండ్లలో..:**
మంత్రి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు జన్మదిన వేడుకలను పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఈజీఎస్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టరన దళితరత్న అందెయాకన్న, మండలపార్టీ ఉపాధ్య క్షుడు ఎండి. అసిఫ్‌లు శుభాకాంక్షలు తెలిపారు.



## క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

**- మంత్రి దయాకర్‌రావు**



**పాలకుర్తి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సీఎం కేసీఆర్ క్రీడలను ప్రోత్సహిస్తూ నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఒత్తిడిని జయించడానికి తోడ్పడుతాయని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయని ఆయన అన్నారు. క్రీడల ద్వారా ఐకమత్యం పెరుగుతుందని, క్రీడాకారులు సమయస్ఫూర్తితో ఆటలు ఆడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువచైతన్య యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## స్కైజిమ్ ఆధ్వర్యంలో ర్రాష్టస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

**అభినందించిన ఎమ్మెల్యే, హాజరైన కార్పొరేటర్లు**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్**
గ్రేటర్ వరంగల్ మహాన నగరం 22వ డివిజన్ తోట మైదానంలో స్కై జిమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు వరంగల్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ వారు నిర్వహించారు. ఇందులో భాగంగా 50 నుండి 90 కిలోల వరకు దాదాపు 10 విభాగాలలో మిస్టర్ తెలంగాణ అండ్ మిస్టర్ వరంగల్ బాడి బిల్డింగ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. మిస్టర్ వరంగల్ బాడీ బిల్డింగ్ పోటీలలో ఓవరాల్‌ను ఎండి ఖాజా కైవసం చేసుకోగా మిస్టర్ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో ఎన్ఎన్ కఫ్ హైదరాబాద్‌కు చెందిన శివ గెలుపొంది షీల్డ్, పథకాలను అందుకున్నారు. ఈ పోటీలకు క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు తరలిరాగా వారిని బాడి బిల్డర్స్ తమ దేహ కండరాలతో బాడి బిల్డింగ్ చేసి ఉత్సాహపరిచారు. ఈ పోటీలను ఇంత అద్భుతంగా నిర్వహించినందుకు గాను వరంగల్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పసుపునూరి శ్రీనివాస్‌ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా తెలంగాణ బాడి బిల్డింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హరిసింగ్, వైస్ ప్రెసిడెంట్ ఎండి ఇంతియాజ్, సురేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, ఆడెపు శ్రీనివాస్, దిడ్డి కుమారస్వామి, కార్యక్రమంలో స్కైజిమ్ శ్రీనివాస్‌తో రంజిత్ కడారి సదానందం, ప్రజ్ఞ గ్రూప్ నిర్వాహకులు జంగా ధర్మేంద్రచారి, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

